




# ప్రజావీక్షణం
దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్



PJV ప్రజా వీక్షణం టీవి

Subscribe



www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :270 24 సోమవారం ఆగస్టు 2026 పేజీలు : 08 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari


## హర్మూజ్ జలసంధి మాదే...
### మ్యాప్‌ను పోస్ట్ చేసిన ట్రంప్

- హర్మూజ్ జలసంధిని అమెరికా కొత్త భూభాగంగా అభివర్ణించిన ట్రంప్
- మ్యాప్ సహా సోషల్ మీడియాలో సంచలన పోస్ట్ చేసిన అమెరికా అధ్యక్షుడు
- ట్రంప్ వ్యాఖ్యలను భ్రమలుగా కొట్టిపారేసిన ఇరాన్
- ఇరాన్‌పై అత్యంత కఠినమైన ఆంక్షలకు సిద్ధమవుతున్న అమెరికా




అగ్రరాజ్యం అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ప్రపంచ చమురు రవాణాలో అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని 'అమెరికా కొత్త భూభాగం'గా అభివర్ణిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ...మిగతా 2 లో...

## జాతీయ అంతరిక్ష దినోత్సవం
### యువత కొత్త టెక్నాలజీలను నిర్మిస్తోందన్న మోదీ

02

- జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు
- అంతరిక్ష రంగంలో భారత్ పెట్టుబడిదారులకు ఆకర్షణీయ కేంద్రంగా మారిందన్న పీఎం
- కొత్త టెక్నాలజీలను ఆవిష్కరిస్తున్న జెన్-జీ ఇంజనీర్లపై ప్రధాని ప్రశంసలు
- చంద్రయాన్-3 ల్యాండింగ్ గుర్తుగా ఆగస్టు 23న అంతరిక్ష దినోత్సవం
- 'వికసిత భారత్' లక్ష్యంతో ఈ ఏడాది అంతరిక్ష దినోత్సవ వేడుకలు





## బెంగాల్‌లో ఉండాలంటే వందేమాతరం పాడాల్సిందే: సువేందు అధికారి

- బెంగాల్‌లో నివసించే ప్రతిఒక్కరూ వందేమాతరం పాడాలన్న సీఎం
- జాతీయవాదం, దేశభక్తి విషయంలో లాంటి రాజీ పడబోమని వ్యాఖ్య
- జాదవ్‌పూర్ యూనివర్సిటీలో దేశ వ్యతిరేక శక్తులు ఉన్నాయని ఆరోపణ
- ఇప్పటికే రాష్ట్రంలోని పాఠశాలల్లో వందే మాతరం తప్పనిసరి చేసిన ప్రభుత్వం

పశ్చిమ బెంగాల్‌లో నివసించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా 'వందేమాతరం' పాడాల్సిందేనని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సువేందు అధికారి సంచలన వ్యాఖ్యలు చేశారు. జాతీయవాదం, దేశభక్తి విషయంలో తమ ప్రభుత్వం రాజీ పడబోదని ఆయన స్పష్టం చేశారు. శనివారం తన భవానీపూర్ నియోజకవర్గంలో అన్నపూర్ణ యోజన లబ్ధిదారులతో జరిగిన సమావేశంలో సువేందు అధికారి ప్రసంగించారు. "పశ్చిమ బెంగాల్‌లో ఉండాలంటే, వందేమాతరం పాడాల్సిందే.

...మిగతా 2 లో...




# విద్యా హబ్‌గా హైదరాబాద్...
## - కేంబ్రిడ్జ్, లండన్ వర్సిటీలకు రేవంత్ ఆహ్వానం

- లండన్ యూనివర్సిటీని సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి
- హైదరాబాద్‌లో క్యాంపస్ ఏర్పాటుపై లండన్ వర్సిటీ సానుకూలత
- కేంబ్రిడ్జ్ వర్సిటీ ప్రతినిధులతోనూ సీఎం బృందం చర్చలు
- హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా మార్చడమే లక్ష్యం
- తెలంగాణతో కలిసి పనిచేసేందుకు కేంబ్రిడ్జ్ ప్రొఫెసర్ల ఆసక్తి

“తెలంగాణకు అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థలను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లండన్‌లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రితో పాటు మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలోని బృందం 'లండన్ యూనివర్సిటీ'ని సందర్శించింది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో తమ క్యాంపస్‌ను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు విశ్వవిద్యాలయ ప్రతినిధులు వెల్లడించారు. తెలంగాణలో ఉన్న అనుకూలతలు, విద్యా రంగంలో ఉన్న అవకాశాలను సీఎం బృందం వారికి వివరించింది.అంతకుముందు రేవంత్ రెడ్డి బృందం కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయ ప్రతినిధులతో సమావేశమై విద్య, పరిశోధన రంగాల్లో పరస్పర భాగస్వామ్య అవకాశాలపై చర్చించింది. హైదరాబాద్‌లో తమ క్యాంపస్‌ను ఏర్పాటు చేసి, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యా కోర్సులను, పరిశోధనా కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకురావాలని సీఎం కోరారు. ప్రపంచస్థాయి అత్యుత్తమ విద్యాసంస్థలకు హైదరాబాద్ ప్రధాన గమ్యస్థానంగా మారుతోందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ పర్యటనలో భాగంగా కేంబ్రిడ్జ్ జడ్జ్ బిజినెస్ స్కూల్‌కు చెందిన ప్రొఫెసర్లు జయదీప్ ప్రభు, వెంకట శిరీష్ గండికోట.. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ విజ్ఞాన కేంద్రంగా (గ్లోబల్ నాలెడ్జ్ హబ్) తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యంలో భాగస్వాములు కావాలని సీఎం రేవంత్ రెడ్డి ఈ విద్యాసంస్థలను ఆహ్వానించారు.”



## అమెరికా పర్యటన రద్దు.. అండగా నిలిచిన ఖర్గేకు సీఎం రేవంత్ కృతజ్ఞతలు

- కేంద్రం అనుమతి నిరాకరించడంతో అమెరికా పర్యటన రద్దు
- లండన్ నుంచి నేరుగా హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమైన సీఎం
- ఈ అంశంలో మద్దతిచ్చిన కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకు ప్రత్యేక కృతజ్ఞతలు
- రాజకీయ కారణాలతోనే పర్యటనను అడ్డుకున్నారని రేవంత్ రెడ్డి ఆరోపణ
- హైదరాబాద్ చేరుకున్నాక పూర్తి వివరాలు వెల్లడిస్తానని ప్రకటన

తన అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం 'రాజకీయ కారణాలతో' అనుమతి నిరాకరించిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ క్లిష్ట సమయంలో తన కు బలమైన మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లి కార్జున ఖర్గేకు ఆయన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు.

...మిగతా 2 లో...




### తెలంగాణలో విద్యార్థులకు ఏటా రూ.12,000..
## దరఖాస్తుకు చివరి తేదీ!

- జాతీయ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు గడువు రేపటితో ముగింపు
- ఎంపికైన విద్యార్థులకు నెలకు రూ.1,000 చొప్పున నాలుగేళ్ల పాటు ఆర్థిక సహాయం
- ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి చదివే విద్యార్థులు అర్హులు
- కుటుంబ వార్షిక ఆదాయం రూ.3.50 లక్షలకు మించరాదు
- రాత పరీక్షలో ప్రతిభ ఆధారంగా విద్యార్థుల ఎంపిక

తెలంగాణలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం అందించే 'నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్' (NMMS) పథకం 2026–27 విద్యా సంవత్సరానికి దరఖాస్తుల గడువు సమీపిస్తోంది. అర్హులైన విద్యార్థులు ఆగస్టు 24వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ...మిగతా 2 లో...

## సమ్మె వద్దు.. సమస్యలు పరిష్కరిస్తాం...
### ఆటో, క్యాబ్ డ్రైవర్లకు మంత్రి పొన్నం భరోసా

- నేటి అర్ధరాత్రి నుంచి తలపెట్టిన బంద్‌ను విరమించాలని ఆటో డ్రైవర్లకు మంత్రి పొన్నం విజ్ఞప్తి
- ఛార్జీల సవరణపై అధ్యయనానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని హామీ
- ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని వెల్లడి
- పాత ఆటోల స్థానంలో ఎలక్ట్రిక్ ఆటోలు కొంటే ప్రభుత్వ ప్రోత్సాహం అందిస్తామన్న మంత్రి




ఇవాళ అర్ధరాత్రి నుంచి తలపెట్టిన నిరవధిక బంద్‌ను విరమించుకోవాలని ఆటో, క్యాబ్, స్కూల్ వ్యాన్ డ్రైవర్లకు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. సమ్మెల ద్వారా సమస్యలు పరిష్కారం కావని, చర్చలతోనే సాధ్యమవుతాయని ఆయన స్పష్టం చేశారు. ఆటో కార్మికుల సమస్యల పరి ష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, వారు చర్చలకు సహకరించాలని కోరారు. హుస్నాబాద్‌లో పర్యటించిన సందర్భంగా మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. ...మిగతా 2 లో...



## సురేఖను ఈసారి కాపాడలేను..!

- కొండా సురేఖను ఈసారి కాపాడలేనన్న టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్
- సీఎం రేవంత్‌పై సుస్మిత వ్యాఖ్యలు పార్టీ లైన్ దాటాయని స్పష్టీకరణ
- రాజగోపాల్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి వ్యాఖ్యలు మాత్రం పరిధి దాటలేదన్న మహేశ్ గౌడ్

02

ప్రజావీక్షణం దినపత్రిక

# జాతీయ అంతరిక్ష దినోత్సవం

## యువత కొత్త టెక్నాలజీలను నిర్మిస్తోందన్న మోదీ

మొదటిపేజీ తరువాయి

జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు, శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. అంతరిక్ష రంగంలో భారత్ ప్రపంచవ్యాప్తంగా దూసుకుపోతోందని, పెట్టుబడిదారులకు ఒక 'ఆయస్కాంతం'లా మారిందని ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా జెన్-జీ యువత సరికొత్త టెక్నాలజీలను నిర్మిస్తోందని ప్రశంసించారు. ఆదివారం ప్రధాని మోదీ తన ప్రసంగాలతో కూడిన ఒక వీడియోను పంచుకున్నారు. "అయోధ్యలో నేను చెప్పినట్లుగా ఇది ఒక కొత్త మార్పునకు నాంది. ఈ కొత్త శకంలో, ప్రపంచ క్రమంలో భారత్ తన అంతరిక్ష ఉనికిని స్థిరంగా విస్తరిస్తోంది. 2047 నాటికి వికసిత భారత్ సాధించాలన్న మన సంకల్పంలో అంతరిక్ష రంగం కీలక పాత్ర పోషిస్తుంది" అని మోదీ పేర్కొన్నారు. దేశ యువతను కొనియాడుతూ "ఈ రోజు మన జెన్-జీ ఇంజనీర్లు, డిజైనర్లు, కోడర్లు, శాస్త్రవేత్తలు కొత్త సాంకేతికతలను ఆవిష్కరిస్తున్నారు. ప్రొపల్షన్ సిస్టమ్స్ నుంచి శాటిలైట్ ప్లాట్‌ఫారమ్‌ల వరకు, మన యువత గతంలో ఊహించని రంగాలలో పనిచేస్తోంది" అని అన్నారు. ఇస్రో విజయాలు ఎంతోమంది పిల్లలకు శాస్త్రవేత్తలు కావాలనే స్ఫూర్తిని ఇస్తున్నాయని చెప్పారు. 2023లో ఇదే రోజున చంద్రయాన్-3 విక్రమ్ ల్యాండర్ చంద్రుడి దక్షిణ ధ్రువంపై విజయవంతంగా దిగిన చారిత్రక ఘట్టానికి గుర్తుగా ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది "వికసిత భారత్ దిశగా: ఆవిష్కరణ, సహకారం, ప్రపంచ అంతరిక్ష నాయకత్వం" అనే థీమ్‌తో వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ మాట్లాడుతూ, దేశ అంతరిక్ష పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆవిష్కరణలు, భాగస్వామ్యాలు ఎంతో అవసరమని పిలుపునిచ్చారు.

# బెంగాల్‌లో ఉండాలంటే వందేమాతరం పాడాల్సిందే: సువేందు అధికారి

మొదటిపేజీ తరువాయి

ఈ ముఖ్యమంత్రి జాతీయవాదం, దేశభక్తి విషయంలో రాజీపడరు" అని ఆయన తేల్చిచెప్పారు. ఇటీవల జాదవ్‌పూర్ యూనివర్సిటీలో విద్యార్థి సంఘాల మధ్య జరిగిన ఘర్షణల నేపథ్యంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. యూనివర్సిటీలో కొన్ని 'దేశ వ్యతిరేక', 'జిహాదీ' శక్తులు ఉన్నాయని ఆయన ఆరోపించారు. వందేమాతరం పాడటాన్ని, జాతీయ పతాకావిష్కరణను, సీసీటీవీ కెమెరాల ఏర్పాటును వారు అడ్డుకుంటున్నారని విమర్శించారు. క్యాంపస్‌లో గణతంత్ర, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరగకుండా కూడా ఈ శక్తులు అడ్డుపడుతున్నాయని మండిపడ్డారు. "కొన్ని మీడియా సంస్థలు దేశ వ్యతిరేకులకు మద్దతుగా ఎంత రాసినా, జాదవ్‌పూర్ లోపల, బయట మేము జాతీయవాదాన్ని స్థాపిస్తాం" అని సువేందు పేర్కొన్నారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను నెరవేర్చడానికే తమ ప్రభుత్వం ఏర్పడిందని, జాదవ్‌పూర్ యూనివర్సిటీ జాతీయవాదాన్ని, భారతీయ, సనాతన సంస్కృతిని ప్రతిబింబించాలని ఆయన అన్నారు. కాగా, 2026 మే నెలలోనే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఉదయం అసెంబ్లీ సమయంలో వందేమాతరం పాడటాన్ని సువేందు ప్రభుత్వం తప్పనిసరి చేసిన విషయం తెలిసిందే. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలోని పౌరులందరికీ దీన్ని వర్తింపజేస్తూ ఎలాంటి అధికారిక ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడలేదు. ఇది సీఎం చేసిన రాజకీయ ప్రకటనగానే భావించాల్సి ఉంటుంది.

# హార్మ్యూజ్ జలసంధి మాదే...

## మ్యాప్‌ను పోస్ట్ చేసిన ట్రంప్

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు హార్మూజ్ జలసంధిని అమెరికా భూభాగంగా చూపిస్తున్న ఒక మ్యాప్‌ను ఆయన తన ట్రూత్ సోషల్ ఖాతాలో ఆదివారం మరోసారి పోస్ట్ చేశారు. ఇరాన్‌పై కఠినమైన ఆంక్షలు విధించేందుకు అమెరికా సిద్ధమవుతున్న తరుణంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. గతంలోనూ ట్రంప్ ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. సౌత్ కరోలినాలో జరిగిన ఓ ర్యాలీలో మాట్లాడుతూ "నేను హార్మూజ్ జలసంధిని ప్రస్తుతం అమెరికా భూభాగంగానే చూస్తున్నాను" అని స్పష్టం చేశారు. ఇరాన్ నౌకలు, ఓడరేవులపై అమెరికా నావికాదళం దిగ్బంధనం కొనసాగిస్తున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ జలమార్గం గుండా రాకపోకలను అమెరికాయే నియంత్రిస్తోందని, దీనిని అధికారికంగా అమెరికా భూభాగంగా ప్రకటించే ఆలోచనను కూడా ఆయన గతంలో ప్రస్తావించారు. ప్రపంచంలోని ఐదో వంతు సముద్ర చమురు రవాణా ఈ మార్గం గుండానే జరుగుతుంది. ట్రంప్ వాదనలను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. ఇవి కేవలం 'భ్రమలు' మాత్రమేనని ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి కజెం ఘరిబబాది కొట్టిపారేశారు. అమెరికా తన హామీలను నెరవేర్చి, వైఖరి మార్చుకునేంత వరకు హార్మూజ్ జలసంధి మూసే ఉంటుందని సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి మొహసెన్ రెజాయీ వంటి ఇతర అధికారులు స్పష్టం చేశారు. తమపై అమెరికా కొత్తగా విధించబోయే ఆంక్షలను కూడా టెహ్రాన్ తీవ్రంగా వ్యతిరేకించింది. అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్, ఇరాన్‌పై విధించనున్న కొత్త ఆంక్షల వివరాలను త్వరలో వెల్లడించనున్నారని తెలుస్తోంది. ఇవి ఇరాన్‌పై ఇప్పటివరకు విధించిన వాటిలో అత్యంత కఠినమైనవని, దేశ ఆర్థిక వ్యవస్థను, ముఖ్యంగా చమురు వాణిజ్యాన్ని దెబ్బతీయడమే లక్ష్యంగా వీటిని రూపొందించినట్లు అమెరికా వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ఈ ప్రాంతంలో అమెరికా దిగ్బంధనం కారణంగా నౌకా రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అయితే, కొన్ని నౌకలు అమెరికా భద్రత నడుమ లేదా ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణిస్తున్నాయి. అంతర్జాతీయ చట్టాల ప్రకారం, ఇలాంటి జలసంధులపై ఏ ఒక్క దేశానికీ పూర్తి ఆధిపత్యం ఉండదని నిపుణులు పేర్కొంటున్నారు.

# సమ్మె వద్దు.. సమస్యలు పరిష్కరిస్తాం...

## ఆటో, క్యాబ్ డ్రైవర్లకు మంత్రి పొన్నం భరోసా

మొదటిపేజీ తరువాయి

ఆటో కార్మికుల ప్రధాన డిమాండ్లలో ఒకటైన ఛార్జీల సవరణపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్రంలో 2015 నుంచి ఆటో ఛార్జీలు పెరగలేదన్న విషయాన్ని ప్రస్తావిస్తూ, పెరుగుతున్న నిర్వహణ వ్యయాలను దృష్టిలో ఉంచుకుని ఛార్జీల పెంపుపై అధ్యయనం చేసేందుకు త్వరలోనే ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కమిటీలో రవాణా శాఖ అధికారులతో పాటు ఆటో కార్మిక సంఘాల ప్రతినిధులకు కూడా స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, ఆటో కార్మికుల కోసం ఒక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కేబినెట్ ఇప్పటికే నిర్ణయం తీసుకుందని పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ బోర్డు కార్యకలాపాలు ప్రారంభించేందుకు వీలుగా మార్గదర్శకాలను త్వరలోనే ఖరారు చేస్తామని పేర్కొన్నారు. గతంలో ఆర్టీసీ కార్మికుల సమస్యలను ఎంత సీరియస్‌గా తీసుకుని పరిష్కరించామో, అదే రీతిలో ఆటో కార్మికుల సమస్యలనూ పరిష్కరిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఆటో డ్రైవర్ల ఇబ్బందులను కూడా పరిగణనలోకి తీసుకుని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పారు. పర్యావరణ హితమైన రవాణాను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని మంత్రి తెలిపారు. పాత డీజిల్, పెట్రోల్ ఆటోలను స్క్రాప్ చేసి కొత్త ఎలక్ట్రిక్ ఆటోలను కొనుగోలు చేసే డ్రైవర్లకు ప్రభుత్వ సహకారం అందిస్తామన్నారు. అలాగే, పాత వాహనాలను గ్రీన్ ఎనర్జీలోకి మార్చుకునేందుకు (రెట్రోఫిట్టింగ్) త్వరలోనే ఒక కొత్త పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో, ఆటో, క్యాబ్ డ్రైవర్లు తమ బంద్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని, ప్రభుత్వంతో చర్చలకు ముందుకు రావాలని పొన్నం ప్రభాకర్ మరోసారి కోరారు.

# అమెరికా పర్యటన రద్దు.. అండగా నిలిచిన ఖర్గేకు సీఎం రేవంత్ కృతజ్ఞతలు

మొదటిపేజీ తరువాయి

లండన్‌లో తాను చేపట్టాల్సిన అధికారిక సమావేశాలు, కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయని రేవంత్ రెడ్డి తెలిపారు. అయితే, కేంద్ర విదేశాంగ శాఖ తన అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించినందున, తొలుత అనుకున్న ప్రకారం బోస్టన్‌కు వెళ్లకుండానే తన పర్యటనను ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగి వస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. "గడిచిన మూడు రోజులుగా లండన్‌లో నాకు లభించిన మద్దతుకు ఎంతో సంతోషంగా ఉంది. ఈ అంశంలో నాకు మద్దతుగా నిలిచిన పార్టీకి, నాయకులకు, దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలకు ధన్యవాదాలు. హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన తర్వాత సంబంధిత అన్ని విషయాలపై మాట్లాడతాను" అని రేవంత్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. కేంద్రం తీరుపై మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆగ్రహం అంతకుముందు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించడంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రాలకు పెట్టుబడులను ఆకర్షించేందుకు ముఖ్యమంత్రులు చేసే పర్యటనలను ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం అన్యాయమని ఆయన మండిపడ్డారు. కేంద్రం పక్షపాత వైఖరితో వ్యవహరిస్తోందని ఆరోపించారు. "కేంద్రానికి నచ్చిన వారికి అనుమతులు ఇవ్వడం, ఇతరులకు నిరాకరించడం సరైంది కాదు. అమెరికాలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎన్నారైలు పెద్ద సంఖ్యలో ఉన్నారు. వారిని కలిసి తమ రాష్ట్రాల్లో పరిశ్రమలు పెట్టాలని, పెట్టుబడులు తీసుకురావాలని ముఖ్యమంత్రులు ఆహ్వానిస్తారు. ఈ పర్యటనల ద్వారా వచ్చే పెట్టుబడులు కేవలం రాష్ట్రానికే కాక, దేశానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. తద్వారా ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. అలాంటి కీలకమైన పర్యటనను అడ్డుకోవడం ద్వారా కేంద్రం దేశ ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తోంది" అని ఖర్గే వ్యాఖ్యానించారు. లండన్ నుంచి రేవంత్ రెడ్డి నేరుగా హైదరాబాద్‌కు రానుండటంతో, ఆయన తిరిగి వచ్చాక ఈ వివాదంపై ఏ విధంగా స్పందిస్తారనేది రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. ఈ ఘటన కాంగ్రెస్, బీజేపీ మధ్య మరో రాజకీయ ఘర్షణకు దారితీసింది.

# సురేఖను ఈసారి కాపాడలేను..!

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రి కొండా సురేఖ, ఆమె కుమార్తె సుస్మిత వ్యాఖ్యల వివాదం మరింత ముదురుతోంది. ఈ వ్యవహారంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో అవకాశం ఉన్నప్పుడు సురేఖను కాపాడానని, కానీ ఇప్పుడు ఆమెను కాపాడే పరిస్థితి లేదని తేల్చిచెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలు పార్టీ లైన్ దాటాయని ఆయన స్పష్టం చేశారు. నిజామాబాద్‌తో పాటు పలుచోట్ల మీడియాతో మాట్లాడిన మహేశ్ గౌడ్, సుస్మిత వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నామని తెలిపారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి మాట్లాడిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే మంత్రి కొండా సురేఖకు షోకాజ్ నోటీసులు జారీ చేశామని, ఆమె ఇచ్చే వివరణను బట్టి తదుపరి చర్యలు ఉంటాయని వివరించారు. ఈ వ్యాఖ్యలు పార్టీకి, ప్రభుత్వానికి నష్టం కలిగించేలా ఉన్నాయని, వీటిని ఉపేక్షించేది లేదని అన్నారు. మరోవైపు, టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు మల్లు రవి నేతృత్వంలో శనివారం గాంధీ భవన్‌లో సమావేశం జరిగింది. కొండా సురేఖ సమర్పించిన వివరణను కమిటీ పరిశీలించింది. కుమార్తె వ్యాఖ్యలు వ్యక్తిగతమని సురేఖ చెప్పినప్పటికీ, కమిటీ దానితో ఏకీభవించలేదు. మంత్రిగా ఉన్న సురేఖ ఆ వ్యాఖ్యలను ఖండించకపోవడం తప్పని అభిప్రాయపడింది. అయితే, తుది నిర్ణయం తీసుకోకుండా మరిన్ని సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. ఇదే సమయంలో, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ధ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పార్టీ లైన్ దాటలేదని మహేశ్ గౌడ్ స్పష్టం చేయడం గమనార్హం. కేవలం సురేఖ కుమార్తె వ్యాఖ్యలపైనే పార్టీ తీవ్రంగా దృష్టి సారించినట్లు ఆయన మాటల ద్వారా వెల్లడైంది.





# తెలంగాణలో విద్యార్థులకు ఏటా రూ.12,000.. దరఖాస్తుకు చివరి తేదీ!

మొదటిపేజీ తరువాయి

ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులు 8వ తరగతి తర్వాత చదువును మధ్యలో ఆపకుండా ప్రోత్సహించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. ఈ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులకు నెలకు రూ. 1,000 చొప్పున, ఏడాదికి మొత్తం రూ. 12,000 ఆర్థిక సహాయం అందుతుంది. ఈ సహాయం 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు, అంటే మొత్తం నాలుగేళ్ల పాటు కొనసాగుతుంది. కుటుంబ వార్షిక ఆదాయం రూ. 3.50 లక్షలకు మించని విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. విద్యార్థులు 7వ తరగతిలో కనీసం 55% మార్కులు సాధించి ఉండాలి (ఎస్సీ/ఎస్టీ విద్యార్థులకు 5% మినహాయింపు ఉంటుంది). రాత పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేస్తారు. ఈ పరీక్షలో మెంటల్ ఎబిలిటీ టెస్ట్ (MAT), స్కాలాస్టిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (SAT) ఉంటాయి. అయితే, నవోదయ, కేంద్రీయ విద్యాలయాలు, సైనిక్ స్కూళ్లు, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఈ పథకానికి అర్హులు కారు. స్కాలర్‌షిప్ కొనసాగాలంటే, విద్యార్థులు ప్రభుత్వ లేదా ఎయిడెడ్ పాఠశాలలు/కళాశాలల్లోనే చదువును కొనసాగించాల్సి ఉంటుంది. దరఖాస్తుకు రేపే చివరి తేదీ కావడంతో, అర్హులైన విద్యార్థులు వెంటనే స్పందించాలని అధికారులు కోరుతున్నారు. పథకానికి సంబంధించిన పూర్తి వివరాలు, దరఖాస్తు విధానం కోసం అధికారిక వెబ్‌సైట్ bse.telangana.gov.in ను సందర్శించవచ్చు.

# నేటి ప్రజావాణిలో అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలి..

దేవరకద్ర, ఆగస్టు 23 ప్రజా విక్షణం



మండల కేంద్రంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని. ఎంపీడీవో శ్రీనివాసరావు, ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఆయన మాట్లాడు తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించిందని చెప్పారు. మండల పరిధిలోగల అన్ని శాఖల అధికా రులు ఉదయం 10 గంటలకు ఎంపీడీవో కార్యాలయానికి రావాలని సూచించారు. శాఖల వారీగా వచ్చిన ఫిర్యాదులను తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజావాణి కార్యక్రమం పట్ల నిర్లక్ష్యం చేసే అధికారులకు నోటీసులు జారీ చేయడం జరుగుతు ందన్నారు. మండల స్థాయిలో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు.

# 25న కౌకుంట్ల మండల కేంద్రంలో బోనాల పండుగ..

దేవరకద్ర ఆగస్టు 23 ప్రజా వీక్షణం

దేవరకద్ర నియోజకవర్గ పరిధిలో కౌకుంట్ల మండల కేంద్రంలో ఈ నెల 25న బోనాల పండుగ కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని గ్రామస్తులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బోనాల పండుగ సందర్భంగా పోచమ్మ దేవా లయాన్ని రంగా రంగా లతో తీర్చిది ద్ది విద్యుత్ దీపాలతో అలంకరణ చేస్తున్నారు. బోనాల పండుగ సంద ర్భంగా వివిధ గ్రామాలలో ఉన్న వారి వారి కుటుంబ సభ్యులు సొంత గ్రామాలకు వస్తున్నారు.



# దేవాలయాల అభివృద్ధికి ప్రజాపాలన ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత..





## ఎమ్మెల్యే జిఎంఆర్..

దేవరకద్ర ఆగస్టు 23 ప్రజా విక్షణం

తెలంగాణ రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధిక ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, అన్నారు. ఆదివారం నియోజకవర్గ పరిధిలో మూసాపేట్ మండలం పోల్కంపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.50 లక్షల నిధులతో చేపట్టిన శ్రీ శివాలయ పున ర్నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూ జ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ, ముఖ్యమ ంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధా న్యత ఇస్తున్నారనిఆయన ప్రశంసిం చారు.భద్రాద్రి శ్రీ. సీతారామచంద్ర స్వామి ఆలయ పునరుద్ధరణ, అభివృద్ధి పనులకు, 351 కోట్ల నిధులు, వేములవాడ శ్రీ. రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి 250 కోట్ల నిధులు, కురుమూర్తి స్వామి ఆలయ అభివృద్ధి పనులకు 110 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి, దేవాలయా లను మరింత అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాల నే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ముందుకు సాగుతున్నారని ఆయ న అన్నారు.దేవాలయాల అభివృద్ధితో పాటు వాటి ప్రాచీన వైభవాన్ని కాపాడు తూ, భక్తుల విశ్వాసాలకు అనుగుణం గా సౌకర్యాలు కల్పించడంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంద నిఆయన పేర్కొన్నారు.పోల్కంపల్లి శ్రీ శివాలయ పునర్నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు చేయడం కూడా ముఖ్యమంత్రి గ్రామీణ ప్రాంతాల దే వాలయాల అభివృద్ధికి ఇస్తున్న ప్రాధా న్యతకు నిదర్శనమనిఆయన తెలిపారు .అనంతరం గ్రామంలో హై మాస్ట్ లైట్లను ప్రారంభించి, పలు ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# వేతన కమిటీ ఆలస్యం వల్ల కార్మికుల్లో ఆందోళన

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 23(ప్రజా వీక్షణం):

12వ వేతన సవరణ కమిటీ ఏర్పాటు లో జరుగుతున్న జాప్యం వల్ల సింగరేణి కార్మికుల్లో ఆందోళన నెలకొందని ఇక ఆలస్యం చేయకుండా వేతన సవరణ కమిటీని వెంటనే ఏర్పాటు చేసి కార్మికులకు న్యాయం చేయాలని అఖిల్ భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘం జాతీయ కార్యదర్శి మాధవ నాయక్ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి సంస్థ ను పరిరక్షించడంతో పాటు కార్మికుల హక్కులు ప్రయోజ నాలను కాపాడేం దుకు 12వ జాయిం ట్ బైపార్టైట్ కమిటీ ఫర్ ది కోల్ ఇండస్ట్రీ(జేబీసీసీఐ) వేతన సవరణ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25వ తేదీన కొత్తగూడెం సింగరేణి కేసిఓఏ క్లబ్బులో ప్రత్యేక సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆయ న పేర్కొన్నారు. కార్మికుల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలు పునిచ్చారు. సింగరేణి కేవలం ఒక బొగ్గు సంస్థ మాత్రమే కాదని వేలాది కార్మిక కుటుంబాలకు జీవనాధారమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆర్థికాభివృ ద్ధిలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తోం దని పేర్కొన్నారు.50 వేల కోట్లకు పైగా బకాయిలతో సింగరేణికి ఆర్థిక సంక్షోభ ం ఏర్పడిందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ట్రాన్స్కో జెన్కో నుండి సింగరేణి సంస్థకు రావాల్సిన బకాయిలు సకాలంలో అందకపోవడం తో సంస్థ 50 వేల కోట్లకు పైగా బకాయిల భారాన్ని ఎదుర్కొంటూ తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిలో ఉందని మాధవ నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి వంటి కీలకమైన ప్రభుత్వ రంగ సంస్థ ఆర్థికంగా బలహీనపడితే దాని ప్రభావం సంస్థ భవిష్యత్తుతో పాటు లక్షలాది బడుగు బలహీన వర్గాల కార్మిక కుటుంబాలపై పడే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. అందువల్ల సింగరేణిని రాజకీయ జోక్యాల నుంచి కాపాడుతూ సంస్థకు రావాల్సిన బకాయిలను సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకుని సంస్థ ఆర్థిక పరిరక్షణకు సమగ్ర చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా సింగరేణి పరిరక్షణ సంస్థ ఆర్థిక బలోపేతం కార్మికుల హక్కుల పరిరక్షణ 12వ వేతన సవరణ కమిటీ సాధన అనే నాలుగు ప్రధాన అంశాల పై కార్మికు లు ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపుని చ్చారు. సింగరేణి కార్మికుల సమస్యల పై జరిగే సదస్సుకు ముఖ్య అతిథులుగా బిఎమ్ఎస్ రాష్ట్ర సంఘట న కార్యదర్శి రామ్మోహన్ పాల్గొని సింగరేణి పరిరక్షణ, సంస్థ ఆర్థిక పరిస్థితి కార్మికుల హక్కులు 12వ వేతన సవరణ కమిటీ సాధనపై విలువైన సందేశం అందించనున్నారని పేర్కొన్నారు.అలాగే సింగరేణికి చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల నాయకులు ప్రత్యేక అతిథులుగా పాల్గొని సింగరేణి పరిరక్షణ కార్మిక సంక్షేమం సామాజిక న్యాయం 12వ వేతన సవరణ కమిటీ సాధనపై తమ మద్దతు విలువైన ఆలోచనలు సూచనలు సందేశాలను అందించనున్నారు. సింగరేణి కార్మికు లు ఉద్యోగులు కార్మిక సంఘాల నాయకులు ప్రజాప్రతిని ధులు సింగరేణి పరిరక్షణను కోరుకునే ప్రతి



ఒక్కరూ ఈ సదస్సుకు పెద్ద సంఖ్యలో హాజరై సింగరేణి పరిరక్షణ సంస్థ ఆర్థిక బలోపేతం కార్మికుల హక్కుల సాధన 12వ వేతన సవరణ కమిటీ ఏర్పాటు కోసం ఐక్యంగా తమ గళాన్ని వినిపించాలని మాధవ నాయక్ పిలుపునిచ్చారు.

# మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయి..

## బ్యాటింగ్ చేస్తూ పాపులర్ క్రికెట్ హబ్ బాక్స్ క్రికెట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే..

దేవరకద్ర ఆగస్టు 23 ప్రజా వీక్షణం

మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహద పడతాయని వాటిని యువత సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారము నియోజకవర్గ పరిధిలో భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని (ఉడిపి కృష్ణ హోటల్ ) వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన పాపులర్ క్రికెట్ హబ్ (బాక్స్ క్రికెట్)ను బ్యాటింగ్ చేస్తూ ఎమ్మెల్యే ప్రారంభించారు. తదుపరి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనమాట్లాడుతూ,యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు ఇటువంటి క్రీడా వేదికలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. క్రీడల అభివృద్ధి కోసం కూడా ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని ఆయన అన్నారు. నేటి సమాజంలో యువత క్రీడలపై ఎక్కువ ఆసక్తి కనబరచాలని ఆయన అన్నారు. తదుపరి నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.





# బీసీల రాజకీయ సాధికారతకు మరో ముందడుగు : డాక్టర్ తాడివలస దేవరాజు

## బీసీ రిజర్వేషన్ల నిర్ణయం చారిత్రాత్మకం : కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు

చీరాల : ఆగష్టు 23 ( ప్రజా వీక్షణం )




బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా అధ్యక్షులు ముప్వ ల వెంకటరమణ రావు సూచన మేరకు చీరాలలో పట్టణ బిజెపి కార్యాలయం నందు బాపట్ల జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ తాడి వలస దేవరాజు అధ్యక్షత ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ,ఆంధ్రప్రదేశ్ లో బీసీల రాజకీయ సాధికారతకు కూటమి ప్రభుత్వం తీసుకున్న 34 శాతం గ్రామీణ, 33.33 శాతం పట్టణ బీసీ రిజర్వేషన్ల నిర్ణయం చారిత్రాత్మ కమని డాక్టర్ తాడివలస దేవరాజు అన్నారు. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ పీవీఎన్ మాధవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ముప్వల వెంకటరమణ రావు మాట్లా డుతూ.....రిజర్వేషన్ల ద్వారా బీసీ కుటుంబాల నుంచి రాజకీయ నాయక త్వం మరింతగా ఎదగాలని, స్థానిక సంస్థల్లో బీసీలకు లభించే రాజకీయ ప్రాతినిధ్యం సమర్థవంతంగా ఉపయో గపడాలని దేవరాజు ఆకాంక్షించారు. బీసీల సాధికారతకు కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో కీలకమైన ముందడుగు అని ఆయన పేర్కొన్నారు .ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు ,ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ. ....బీసీ రిజర్వేషన్ల పెంపుపై ప్రత్యేక కేబినెట్ సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకోవడం సామాజిక న్యాయం పట్ల ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు.28 జిల్లాలకు జిల్లా పరిషత్‌లు ఏర్పాటు, మేయర్లు, మున్సిపల్ చైర్మన్లకు ప్రత్యక్ష ఎన్నికల ప్రతిపాదనలు స్థానిక ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.బీసీలకు కేటాయించిన రాజకీయ రిజర్వేషన్ల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో ఆ వర్గాలకే దక్కేలా ప్రభుత్వం స్పష్టమైన విధానం రూపొందించాలని కోరారు. రిజర్వేషన్లు పెంచడం మాత్రమే కాదు.. వాటి ద్వారా బీసీ కుటుంబాల నుంచి రాజకీయ నాయకత్వం ఎదగాలి. ప్రతి రాజకీయ అవకాశం బీసీల సాధికార తకు ఉపయోగపడాలి అని అన్నారు. ఇది ఏ వర్గానికీ వ్యతిరేకం కాదని, బీసీలకు లభించాల్సిన రాజకీయ ప్రాతినిధ్యాన్ని పరిరక్షించాలన్నదే తమ డిమాండ్ అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు ముప్వల వెంకట రమణారావు , ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి కొక్కిలి గడ్డ శ్రీనివాసరాజు , ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు డా. తాడివలస దేవరాజు, ఓబీసీ జిల్లా కార్యదర్శి పింజల భరణి రావు , స్టేట్ కౌన్సిల్ నెంబర్ శంకర శెట్టి నాగేశ్వరరావు , ఓబిసి జిల్లా ఐటీ కన్వీనర్ క్షత్రియ సుహాసిని భాయ్, సీనియర్ ఓబీసీ నాయకులు గోలి మల్లికార్జును డు,ప ట్టణ ఉపాధ్యక్షులు అవ్వారు హనుప్రసాద్, ఓబీసీ సోషల్ మీడియా కన్వీనర్ రావు జగదీష్ సింగ్ పాల్గొ న్నారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

# పుట్టినరోజు అంటే నలుగురికి సాయపడటమే అసలైన వేడుక! --- బండి విజయ్





**పోలవరం, ఆగస్టు 23 (ప్రజా వీక్షణం):**

"పుట్టినరోజు వేడుకలను కేవలం కేకులు కోసి, డబ్బులు ఖర్చుపెట్టుకోవడం వరకే పరిమితం చేసుకోకుండా.. తోటివారి ప్రాణాలను కాపాడేలా సేవా కార్యక్రమాలు చేయడం నిజంగా గొప్ప విషయం" అని పోలవరం నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ బండి విజయభాస్కర్ అన్నారు. సొబ్బన ఆనందరావు సమక్షంలో పోలవరం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ రోడ్డులోని చైతన్య ల్యాబ్ దగ్గర ఆదివారం నాడు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించా రు. జంగారెడ్డిగూడెం కాటన్ దొర హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ మెగా ఉచిత వైద్య శిబిరం కార్యక్రమంలో బండి విజయ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించా రు. ఈ సందర్భంగా బండి విజయ్ మాట్లాడుతూ.. హైదరాబాద్ లోని టెక్ మహీంద్రాలో ఉద్యోగం చేస్తున్న సొబ్బన చంద్రహాస్ జోషి తన పుట్టినరోజును నిరుపేదలకు ఉచిత వైద్యం అందించే సత్‌కార్యంతో జరుపుకోవడం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. సమాజంలో చాలా మందికి చిన్న చిన్న అనారోగ్య సమస్యలు ఉన్నప్పటికీ, ఆర్థిక స్థోమత లేక సరైన వైద్యం చేయించుకో లేకపోతున్నారు. అలాంటి వారి కోసం జంగారెడ్డిగూడెం కాటన్ దొర హాస్పిటల్ ఆధ్వర్యంలో ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అని పేర్కొన్నారు. ఈ మెగా వైద్య శిబిరంలో గుండె, దంత వైద్యంతో పాటు మలేరియా, డెంగ్యూ, షుగర్, బి.పి వంటి కీలక పరీక్షలు ఉచితంగా నిర్వహించి, రోగులకు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేయడం చాలా సంతోషకర మైన విషయమని తెలిపారు. సమాజ హితం కోరి ఇలాంటి మంచి కార్యక్ర మాలు మరిన్ని ప్రాంతాలలో పునరావృ తం కావాలని, యువత అందరూ ఇలాంటి సేవా కార్యక్రమాల వైపు అడుగులు వేయాలని కాంగ్రెస్ కో ఆర్డినేటర్ బండి విజయ్ ఆకాంక్షిం చారు. "సేవయే మార్గంగా, తోటివారి సంక్షేమమే లక్ష్యంగా సాగే ప్రతి పుట్టినరోజు వేడుక సమాజానికి ఒక పెద్ద ఆదర్శం" అని విజయ్ అభివర్ణిం చారు. ఈ స్ఫూర్తిదాయకమైన సేవా కార్యక్రమం స్థానికంగా ఉన్న పలువు రు ప్రముఖులను, యువతను విశేషంగా ఆకట్టుకుంది. ఇలాంటి మంచి వార్తలు సమాజంలో సానుకూల మార్పుకు నాంది పలుకుతాయని పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# పోలవరంలో ఘనంగా మెగా ఉచిత వైద్య శిబిరం..



## ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ బండి విజయ్ , ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి చేతుల మీదుగా ప్రారంభం!

**పోలవరం, ఆగస్టు 23:(ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పట్టణంలోని కాటన్ దొర హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం అత్యంత విజయవంతంగా ముగిసింది. మెకానికల్ ఇంజనీర్‌గా (టెక్ మహీంద్రా, హైదరాబాద్) పనిచేస్తున్న సొబ్బన చంద్రహాస్ జోషి పుట్టినరోజును పురస్కరించుకుని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ రోడ్డులోని చైతన్య ల్యాబ్ దగ్గర ఈ భారీ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజల నుండి విశేష స్పందన లభించగా, రోగులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. అలాగే ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ సర్వీస్ మేనేజింగ్ డైరెక్టర్, న్యాయవాది సొబ్బన ఆనందరావు పర్యవేక్షణలో దిగ్విజయంగా సాగింది. ఈ మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించడానికి విచ్చేసిన ముఖ్య అతిథులు లాంఛనంగా శిబిరాన్ని ప్రారంభించారు. బొరగం శ్రీనివాసులు (ట్రైకార్ చైర్మన్, టీడీపీ పోలవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్), బండి విజయభాస్కర్ (పోలవరం నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్) అలాగే సుంకర వెంకటరెడ్డి (పోలవరం మండల పరిషత్ అధ్యక్షులు) ఈ కార్యక్రమంలో పాల్గొని నిర్వాహకులను అభినందించారు. ఈ శిబిరంలో నిపుణులైన వైద్యుల ఆధ్వర్యంలో పలు రకాల వైద్య సేవలను ఉచితంగా అందించారు. జనరల్ మెడిసిన్, విష జ్వరాలు, మలేరియా, షుగర్, బి.పి. మొదలగు వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. అలాగే గుండె మరియు దంత వైద్యులచే ప్రత్యేకంగా పరీక్షలు చేసి తగు సలహాలు అందించారు. ఆర్.బి.ఎస్., ఇ.సి.జి., మలేరియా, డెంగ్యూ వ్యాధులకు సంబంధించిన రక్త పరీక్షలు ఉచితంగా చేయడంతో పాటు, పరీక్షలు చేయించుకున్న రోగులకు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు.

**ముఖ్య అతిథుల చేతుల మీదుగా లాంఛన ప్రారంభం**

ఈ మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించడానికి విచ్చేసిన ప్రముఖ ముఖ్య అతిథులు శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించి, నిర్వాహకుల సేవాభావాన్ని మనసారా అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వారు మాట్లాడారు:

**బొరగం శ్రీనివాసులు (ట్రైకార్ చైర్మన్, టీడీపీ పోలవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ ):**

"సొబ్బన చంద్రహాస్ జోషి తన పుట్టినరోజును కేవలం వేడుకలతో కాకుండా, సామాజిక బాధ్యతతో పేద ప్రజలకు వైద్యం అందించే మహోన్నత కార్యక్రమంగా



మలచడం అభినందనీయం. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరం, యువతకు ఇవి స్ఫూర్తిదాయకం."అని ట్రైకార్ చైర్మన్ తెలిపారు.

**బండి విజయభాస్కర్ (పోలవరం నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్):**

" గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్యం అందడం కొన్నిసార్లు సవాలుగా మారుతుంది. అలాంటిది నిపుణులైన డాక్టర్లను రప్పించి, అన్ని రకాల పరీక్షలు మరియు మందులను ఉచితంగా అందించడం చాలా గొప్ప విషయం. నిర్వాహకులు మరియు పుట్టినరోజు జరుపుకుంటున్న చంద్రహాస్‌కు నా అభినందనలు."అంటూ బండి విజయ్ మాట్లాడారు.

**ఎం పీపీ సుంకర వెంకటరెడ్డి (పోలవరం మండల పరిషత్ అధ్యక్షులు):**

"ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ఈ మెగా శిబిరాన్ని ఏర్పాటు చేయడం అంకితభావానికి నిదర్శనం. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను. నిర్వాహకులు అందరికీ మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాను." అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం న్యాయవాది వై. సుగుణ కుమారి, చల్లపల్లి వెంకట నరసింహారావు, సీపీఐ మండల కార్యదర్శి ప్రసంగి రాజు, తాడేపల్లి మురళి, దొంతల వర్మ, బుగ్గ మురళి కృష్ణ, ఉచిత సీత, విర్ణాల జాన్, ఎడ్ల వినోద్, గంటా శ్రీను, కేదాశ మోహన్రావు, కడితల రాజు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సేవా కార్యక్రమానికి సొబ్బన ఆనంద్ రావు (న్యాయవాది, మేనేజింగ్ డైరెక్టర్), స్వర్ణలత, సొబ్బన మోహన్, అంజలి , సొబ్బన రాజశేఖర్ బాబు, బేబీ, దాయం జార్జి ముల్లర్, శకుంతల అతిథులను,ప్రజలను సాదరంగా ఆహ్వానించారు. అలాగే వైద్య శిబిరం దిగ్విజయం కావడానికి చీఫ్ ఆర్గనైజర్లు బచ్చుల వెంకటరమణ, డోర్నాల గంగాధర్, కొండే చంటి, వార అర్జున్, సాలి వెంకటేష్, కొంచెం నాగర్జున (చీఫ్ ఆర్గనైజర్), జాలే పోసి రావు, బుద్ధిల రాజేష్, ముప్పర్తి దాసు, రామిక శ్రీను, వేముంటరి నాగేంద్ర, యేసయా (చీఫ్ ఆర్గనైజర్), బర్ల వెంకటేశ్వరరావు, బర్ల కొండలరావు, మహాలక్ష్మి దేవి పేట, మెయిన్ సెంటర్ పొన్నాడ వెంకటేశ్వరరావు తదితరులు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా పుట్టినరోజు వేడుకలను ఇలాంటి సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం అభినందనీయమని పలువురు ప్రముఖులు కొనియాడారు.

# వరిపంటబోనస్ పొందడానికి వివరాలు నమోదు చేసుకోండి..

## వ్యవసాయ అధికారి రాజేంద్ర అగర్వాల్..

**దేవరకద్ర , ఆగస్టు 23 ప్రజా విక్షణం**



మండల పరిధిలోని ఆయా గ్రామాల రైతులు ప్రభుత్వం సూచించిన 7 రకాల వరికి బోనస్ ప్రయోజనం పొందేందుకు ప్రభుత్వం సూచించిన విధంగా వరి సాగుకు సంబంధించిన వివరాలను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి రాజేంద్ర అగర్వాల్, ఆదివారం ఒక ప్రకటనలో సూచించారు. డీలర్ వద్ద వరి విత్తనాలు కొనుగోలు చేసిన చేసే రైతులు సంబంధిత డీలర్ పాయింట్ వద్ద తమ వివరాలను తప్పనిసరిగా నమోదు చేయిం చుకోవాలని రైతులకుఆయన తెలిపారు. ప్రభుత్వం సూచించిన వరి రకాలైన బిపిటి 5204 (సాంబ మసూరి), డబ్ల్యూజి ఎల్ 44 (సిద్ధి), కె ఎన్ ఎం 1638 (కునారం సన్నాలు), హెచ్ ఎం టి, జై శ్రీరామ్, కె ఎన్ ఎం 7715, ఆర్ ఎన్ ఆర్ 15048 (తెలంగాణ సోనా) రకాలు నమోదు చేసుకోవాలనిఆయన పేర్కొన్నారు. సొంత విత్తనాలతో సాగు చేసే రైతులుపై పేర్కొన్న రకాలలో సొంత విత్తనాలతో వరి సాగు చేస్తున్న రైతులు బోనస్ కోసం స్వీయ ధృవీకరణ పత్రాన్ని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు సమర్పించాలనిఅనంతరం ఆయా గ్రామాల ఏఈఓ ద్వారా ఆ వివరాలను ధృవీకరించుకోవాలనిఆయన తెలిపారు. వరి సాగుకు సంబంధించిన వివరాల నమోదు ప్రక్రియను సెప్టెంబర్ 10 లోపు పూర్తి చేసుకోవాలన్నారు.

# వజ్ర ప్రహార్ లో భాగంగా బాపట్లలో కార్డన్ అండ్ సెర్చ్

## 25 అనుమానిత వాహనాలు సీజ్ - గంజాయి నిర్మూలనే లక్ష్యం: డీఎస్పీ చంద్రమౌళి

**బాపట్ల : ఆగష్టు 23 ( ప్రజా వీక్షణం )**

జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు 'వజ్ర ప్రహార్' కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. బాపట్ల డీఎస్పీ సి. హెచ్ చంద్రమౌళి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం బాపట్ల టౌన్,రూరల్ పరిధిలోని కొత్తపాలెం,కుక్కలవారిపాలెం ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న గంజాయి వంటి మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా పటిష్ట చర్యలు తీసుకుంటామని సి. హెచ్ చంద్రమౌళి డీఎస్పీ తెలిపారు. ఈ తనిఖీల్లో 25 అనుమానిత వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. గంజాయి వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బాపట్ల రూరల్ సీఐ ప్రభాకర్,టౌన్ ఎస్ఐ నరసింహ,ఎస్ఐ నస్రీన్, రూరల్ ఎస్ఐ అలేఖ్య, ఏఎస్ఐలు,ఈగల్ టీం సిబ్బంది పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే చెప్పినా కలెక్టర్ చెప్పినా మా పని మాదే

## ఎవరు ఆదేశాలు పట్టించుకోవాల్సిన అవసరం లేదు

## ఇది మన బాపట్ల మున్సిపల్ అధికారుల పనితీరు

**బాపట్ల : ఆగష్టు 23 ( ప్రజా వీక్షణం )**

ఎవరు చెబితే మాకేంటి మా పని మాదే అన్నట్లు వ్యవహరిస్తున్న బాపట్ల మున్సిపల్ అధికారులు. పట్టణంలోని మార్కెట్ వద్ద రైతు బజార్లో ఉండాల్సిన వ్యాపారస్తులు నడిరోడ్డు మీద వ్యాపారాలు చేస్తున్న పట్టించుకునే నాధుడే లేడు. గత కొద్ది రోజులుగా క్రితం శానిటరీ విభాగం,టౌన్ ప్లానింగ్ అధికారులు కలిసి ఒక షాపును టార్గెట్ చేస్తూ అక్కడ జెసిబి తో అక్కడ ఉన్న షెడ్డుని, రైతులు తెచ్చిన కూరగాయలను మొత్తం గందరగోళం చేసిన పరిస్థితి మరి రైతు బజార్లో వ్యాపారం చేయాల్సిన రైతులు నడిరోడ్డు మీద వ్యాపారం చేస్తుంటే వాళ్ళ కనిపించడం లేదా అని ప్రశ్నిస్తున్న మిగతా వ్యాపారస్తులు. కొన్ని లక్షల ఖర్చు పెట్టి రైతు బజార్ నిర్మిస్తే దానిని నిరుపయోగంగా ఉంచడం మాత్రం మన బాపట్ల మున్సిపల్ అధికారులకు బాగా తెలుసు. ఇది ఎవరి లాభం కోసం?, ఎవరి మెప్పుకోసం ? ఎందుకు ఈ విధంగా పట్టి పట్టినట్టు మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదు. కంటికి కనిపించిన సమస్యని పట్టించుకోరు, ఎవరైనా చెప్పిన పట్టించుకోరు, మరి వీళ్ళకి ఎవరు చెబితే బాధ్యతగా పట్టించుకోని పని చేస్తారో అర్థం కావటం లేదు.




ప్రజావీక్షణం దినపత్రిక
GENERAL NEWS
24 సోమవారం ఆగస్టు 2026
5
www.prajaveekshanam.in

## ఉమ్మారెడ్డి సరోజినీ కాలనీలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి

బాపట్ల : ఆగస్టు 23 ( ప్రజా వీక్షణం )

ఆదివారం బాపట్ల పట్టణంలోని ఉమ్మారెడ్డి సరోజినీ కాలనీలో రామాలయం గుడి దగ్గర సమాజ సేవకురాలు బండ్రెడ్డి రజని ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి పిల్లలకి,పెద్దలకి ఆయన యొక్క గొప్ప వ్యక్తిత్వం మరియు సేవా కార్యక్రమం లు గురించి తెలియచేసి అందరికి ఫ్రూట్స్,బిస్కెట్స్ అందచేశారు. అలాంటి మహానుభావులను తలచుకోవాలి అని అది మన బాధ్యత అని తెలియచేశారు.



## ఉత్తర ప్రదేశ్ లో మళ్లీ యోగి ప్రభుత్వం రావాలని..

### అయోధ్యకు వెళ్లిన శంకర్ స్వామిజి..

దేవరకద్ర ఆగస్టు 23 ప్రజా వీక్షణం

వచ్చే ఎన్నికల్లో ఉత్తర ప్రదేశ్ లోని మళ్లీ యోగి ప్రభుత్వం రావాలని కోరుతూ ఆదివారం శంకర్ స్వామీజీ, అయోధ్యకు బయలుదేరి వెళ్లారు.శ్రీ సీతారాముల కళ్యాణం నిమిత్తం అయోధ్య ప్రయాణం తెలంగాణ గోల్కొండ కోట మీద కాషాయ జెండా ఎగరడానికి అంటే భారతీయ జనతా పార్టీ తెలంగాణలోకి అధికారంలోకి రావాలని అలాగే ఉత్తర ప్రదేశ్ లో మళ్లీ యోగి ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరుతూ దేశ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని భారతదేశం హిందూ రాష్ట్రం కావాలని సీతారాముల కళ్యాణం నిర్వహించడం జరుగుతుంది. శ్రీ బైలూర్ యోగి ప్రభు, ఆధ్వర్యంలో దీనిలో ముఖ్యఅతిథిగా శంకర్ స్వామీజీ అలాగే అయోధ్య మేయర్ త్రిపాఠి. పాల్గొన్నారు.



## త్వరలో “గూడెం”కు పాస్‌పోర్ట్ సేవా కేంద్రం

### - ప్రజలకు తీరనున్న కష్టాలు

### - హెడ్ పోస్టాఫీసులో ఏర్పాటుకు చర్యలు

### - ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 23(ప్రజా వీక్షణం):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమై న కొత్తగూడెం పట్టణంలోని హెడ్ పోస్టాఫీసులో త్వరలోనే పోస్ట్ ఆఫీస్ పాస్‌పోర్ట్ సేవా కేంద్రం (పిఓపిఎ ్క) ఏర్పాటు కానుందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగూడెంలో పాస్‌పోర్ట్ కేంద్రం ఏర్పాటు చేయాలని తాను కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు ప్రాం తీయ పాస్‌పోర్ట్ కార్యాలయా నికి సమర్పించిన లేఖలు సంప్రది ంపుల పై అధికారులు సానుకూల ంగా స్పందించారని పేర్కొన్నారు. ఈ మేరకు హైదరాబా ద్ ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి అనుమతితో కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పీఎస్పీ డివిజన్ అండర్ సెక్రటరీకి పరిశీలన నిమిత్తం ప్రతిపాదనలు పంపించినట్లు వివరించారు. కొత్తగూడెం ప్రధాన పారిశ్రామిక గనుల వాణిజ్య కేంద్రంగా విస్తరించి ఉందని ఇక్కడి నుంచి విదేశాలకు వెళ్లే విద్యార్థులు ఉద్యోగులు నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో ఉన్నారని చెప్పారు. ప్రస్తుతం పాస్‌పోర్ట్ సేవల కోసం 75 కిలోమీటర్ల దూరంలోని ఖమ్మం, మహబూబాబాద్ కేంద్రాలకు వెళ్లాల్సి వస్తోందని గుర్తుచేశారు. దీనివల్ల వృద్ధులు మహిళలు విద్యార్థులు ప్రజలు సమయం డబ్బు వృథా చేసుకుంటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ అనంతరం కొత్తగూడెం ప్రత్యేక జిల్లా కేంద్రంగా మారినందున ఇక్కడే పూర్తిస్థాయి కేంద్రం అవసరమని స్పష్టం చేశారు. ఈ సమస్యను కేంద్ర మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లి అనుమతులు సాధించేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నామని తెలిపారు. త్వరలోనే కేంద్రం నుంచి అధికారిక ఆదేశాలు వెలువడి పాస్‌పోర్ట్ సేవా కేంద్రం అందుబాటులోకి రానుందని కూనంనేని తెలిపారు.

## రోటరీ క్లబ్ అఫ్ బాపట్ల ఆధ్వర్యంలో ఉచిత ఆక్యూపంక్చర్ వైద్య శిబిరం

బాపట్ల : ఆగస్టు 23 ( ప్రజా వీక్షణం )

నొప్పులతో బాధపడుతున్న వారికి ఉపశమనం కల్పించడమే లక్ష్యంగా రెండు రోజులపాటు ఉచిత ఆక్యుపంక్చర్ వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు రోటరీ క్లబ్ బాపట్ల అధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం పట్టణంలోని విజయలక్ష్మీపురంలోని రోటరీ కళ్యాణ మండపంలో శిబిరం రెండో రోజు కొనసాగింది. చెన్నైకి చెందిన డాక్టర్ నీలిమ ప్రియదర్శిని పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్య సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల ఆధ్వర్యంలో శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఆక్యుపంక్చర్ చైనాలో శతాబ్దాలుగా అభివృద్ధి చెందిన సంప్రదాయ వైద్య విధానమన్నారు. శరీరంలోని నిర్దిష్ట బిందువుల్లోకి అత్యంత సన్నని సూదులను చొప్పించడం ద్వారా చికిత్స అందిస్తారని వివరించారు. మెడ, నడుము, భుజాల నొప్పులు, మోకాళ్ల నొప్పులు, తలనొప్పి, మైగ్రేన్, కండరాల నొప్పులు, కండరాల బిగుతు వంటి సమస్యలకు ఆక్యుపంక్చర్ ద్వారా ఉపశమనం కల్పించే ప్రయత్నం చేసినట్లు తెలిపారు.కొన్ని సందర్భాల్లో శస్త్రచికిత్స అనంతరం వచ్చే నొప్పి, వికారం వంటి సమస్యలకు కూడా వైద్యుల సూచనల మేరకు చికిత్స అందించినట్లు చెప్పారు. డాక్టర్ నీలిమ ప్రియదర్శిని పర్యవేక్షణలో శిబిరానికి వచ్చిన వారికి వైద్య సేవలు అందించినట్లు పేర్కొన్నారు.డాక్టర్ నీలిమ ప్రియదర్శిని మాట్లాడుతూ ప్రస్తుతం ఆక్యుపంక్చర్‌ను ముఖ్యంగా వెన్ను, మెడ, కీళ్ల నొప్పులు, మోకాళ్ల నొప్పులు, మైగ్రేన్, తలనొప్పి, కండరాల నొప్పులు వంటి సమస్యల్లో ఉపశమనానికి ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. కొన్ని రకాల దీర్ఘకాలిక నొప్పుల్లో ఆక్యుపంక్చర్ కొంత ప్రయోజనం కలిగించవచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయని వివరించారు. శిబిరానికి వచ్చిన వారికి వారి ఆరోగ్య సమస్యలను పరిశీలించి అవసరానికి అనుగుణంగా చికిత్స అందించారు.ఈ ఉచిత వైద్య శిబిరం నందు సుమారు 70 మంది వైద్య శిబిరం నందు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ బాపట్ల కార్యదర్శి మస్తాన్ వలి, కోశాధికారి బాలాజీ,మెడికల్ క్యాంపు చైర్మన్ మల్లికార్జునరావు,ఈ. హరిబాబు,బూర్లే రామ సుబ్బారావు,కొత్త ఆంజనేయ వరప్రసాద్,రమేష్ బాబు,తోట కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.




## ఆంజనేయస్వామి.. నాగదేవత విగ్రహాల పునర్ ప్రతిష్టాపన..

దేవరకద్ర ఆగస్టు 23 ప్రజావిక్షణం



దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని ఐదవ వార్డులో మాజీ వార్డు సభ్యులు డబ్బా ప్రభాకర్ నివాస గృహంలో ఆదివారం వేద పండితుల చేత ఆంజనే య స్వామి, మరియు నాగదేవత, విగ్రహా ల పునర్ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆంజనేయ స్వామి విగ్రహము అలాగే నాగదేవత విగ్రహాన్ని జిలాభిషేకం, ధాన్యాధివాసి తర్వాత వేద పండితులైన పవన్ కుమార్, సంజీవ్ కుమార్, వారి ఆధ్వర్యంలో పుణ్యా వచనం,గణపతి, పూజలు అనంత రం అంగరంగ వైభవంగా ఆంజనేయ స్వామి, మరియు నాగదేవత విగ్రహాలను పునః ప్రతిష్టాపన చేశారు. ఈ పూజా కార్యక్రమంలో ప్రభాకర్ దంపతులు, సుధాకర్ దంపతులు, గోపాల్ దంపతులు, బాలరాజు దంపతులు, రాజదంపతులు, బాలస్వామి దంపతులు, ప్రతాప్ లు దంపతులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## నూతన గృహ ప్రవేశం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే..

దేవరకద్ర ఆగస్టు 23 ప్రజావి క్షణం

మండల పరిధిలోని హజాలాపురం గ్రామంలో మాజీ సర్పంచ్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆదివారము బుచ్చిరెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## నిఘా నీడలో వ్రాత పరీక్ష

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 23(ప్రజా వీక్షణం):

సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న జూనియర్ టెక్నీషియన్(ల్యాబ్), టి అండ్ ఎస్ గ్రేడ్–డి, జూనియర్ టెక్నీషియన్(ఎక్స్–రే), టి అండ్ ఎస్ గ్రేడ్–డి పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేసేందుకు ఆదివారం సింగరేణి మహిళా డిగ్రీ పిజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. జూనియర్ టెక్నీషియన్(ల్యాబ్), టి అండ్ ఎస్ గ్రేడ్–డి లో 15 ఖాళీల కు గాను అర్హులయిన 72 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా 70 మంది అభ్యర్థులు జూనియర్ టెక్నీషియన్(ఎక్స్–రే), టి అండ్ ఎస్ గ్రేడ్–డి లో 6 ఖాళీల కు గాను అర్హులయిన 7 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా ఏడు మంది హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షణలో సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. సింగరేణి మహిళా డిగ్రీ పిజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం(పర్సనల్) ఈఈ అండ్ ఆర్సి ఏజిఎం మురళీధర రావు, ఏజిఎం(విజిలెన్స్) ఎస్.వి.మురళీధర రాజు పర్యవేక్షించి పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు సింగరేణి వెబ్ సైట్ సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుందని తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో ఏజిఎం(పర్సనల్)పి.వేణు గోపాల రావు, పర్సనల్ మేనేజర్ బి.సమ్మయ్య, డివైపిఎం డి.నాగేశ్వరరావు, విజిలెన్స్ఆఫీసర్స్ ఎండి.గౌసుద్దీన్, షిండే సాయినాథ్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతా శారద, ఇతర అధికారులు విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ సిబ్బంది రిక్రూట్మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.



## ప్రకృతిని ఆరాధించే విశిష్ట పండుగ బోనాలు

### - భక్తిభావం ఐక్యతను పెంపొందించే వేడుక

### - ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 23(ప్రజా వీక్షణం):

బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని ప్రజలంతా సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆకాంక్షించారు. లక్ష్మీదేవిపల్లి పరిధిలోని సింగరేణి బంగ్లోస్ గేటు సమీపంలో వెలసిన శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం శ్రావణమాస బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు శ్రావణ బోనాల శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడే గొప్ప సంప్రదాయం మన పండుగల్లో దాగి ఉందని పేర్కొన్నారు. గ్రామాలు పట్టణాలు సుభిక్షంగా ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగుండాలని కోరుతూ భక్తిశ్రద్ధలతో ప్రజలు అమ్మవార్లను కొలవడం మన ఆచారమన్నారు. ఇలాంటి ఉత్సవాలు సమాజంలో సోదరభావం ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన వివరించారు. పోచమ్మ తల్లి చల్లని దీవెనలతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలు శాంతిసౌభాగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం మున్సిపల్ మేయర్ మూడ్ గణేష్, ఆలయ ధర్మకర్త తదితరులు పాల్గొన్నారు.



## మాజీ జడ్పీటీసీ శివారెడ్డి మాతృమూర్తి నాంచారమ్మకు ఘన నివాళులు అర్పించిన తాండ్ర సాంబశివరావు

కర్లపాలెం ( బాపట్ల ) : ఆగస్టు 23 ( ప్రజా వీక్షణం )

బాపట్ల జిల్లా బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు, దిండువారిపాలెం గ్రామ వాస్తవ్యులు మరుప్రోలు శివా రెడ్డి మాతృమూర్తి స్వర్గీయ నాంచారమ్మ పెద్ద ఖర్మ కార్యక్రమంలో పాల్గొని స్వర్గీయ నాంచారమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, మాజీ జడ్పీటీసీ సభ్యులు శివారెడ్డి కుటుంబ సభ్యులకు ఎంపీటీసీ సభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కర్లపాలెం మండల అంబేద్కర్ సేవా సమాజం గౌరవాధ్యక్షులు మందపాటి పరమానంద కుమార్, సీనియర్ మాజీ సైనికులు పాములపాటి వెంకటేశ్వర రెడ్డి,ఏట్ర సదాశివ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీ నేతలకు వైసీపీ సూటి కౌంటర్

## సీబీఐ విచారణకు సిద్ధమా - టీడీపీకి వైసీపీ సవాల్

**నందిగామ, ఆగస్టు 23(ప్రజా వీక్షణం)**




ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలో సీబీఐ పేరు చెబితే ఎవరు భయపడుతున్నారో ప్రజలందరికీ బాగా తెలుసు. మీ నిజాయితీపై అంత నమ్మకం ఉంటే, దమ్ముంటే స్వతంత్ర సీబీఐ విచారణకు సిద్ధమని ప్రకటించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మార్త శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ నేతలకు సూటిగా సవాల్ విసిరారు.డీఎస్సీ ప్రక్రియ చాలా పారదర్శకంగా జరిగిందని చెబుతున్నారు కదా! అయితే ప్రతి అభ్యర్థికి వచ్చిన మార్కులు, సర్టిఫికెట్ల వెరిఫికేషన్ వివరా లు మరియు స్పోర్ట్స్ కోటా వివరాలను వెంటనే ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. కేవలం 39 పోస్టులు ఖాళీగా ఉంచామని చెప్పడం గొప్ప విషయం కాదని, నియామక ప్రక్రియపై వచ్చిన ప్రతి అనుమానానికి ఆధారాలతో సహా సమాధానం చెప్పాలని స్పష్టం చేశారు.గంజాయి గురించి మాట్లాడే అధికార పార్టీ నేతలు, గతాన్ని తవ్వడం ఎందుకు? నేడు రాష్ట్రంలో డ్రగ్స్ పూర్తిగా నియంత్రణలో ఉన్నాయని వారు స్పష్టంగా చెప్పగలరా అని నిలదీశారు. చట్టం ముందు అందరూ సమానులే అయినప్పుడు... అదే నిబంధన అందరికీ వర్తించాలి తప్ప, అధికార పార్టీ వాళ్లకు ఒక న్యాయం, ప్రతిపక్షానికి మరో న్యాయం ఉండకూడదని తెలిపారు.పాత కేసుల పేర్లు చెప్పి ప్రస్తుత ప్రజా సమస్యల నుంచి, ప్రశ్నల నుంచి ఎప్పటికీ తప్పించుకోలేరని హెచ్చరించారు. ప్రెస్‌మీట్లలో గాలిలో ఆరోపణలు చేయడం కాదు, చేతనైతే అసెంబ్లీ వేదికగా ఆధారాలతో చర్చకు రావాలని సవాల్ విసిరారు. ప్రజలు అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పాలని, ప్రశ్నించిన వారిపై ఎదురుదాడి చేయడం ఆపాలని హితవు పలికారు. నిజంగా మీ నిజాయితీపై మీకు నమ్మకం ఉంటే సీబీఐ విచారణకు ఎందుకు భయపడుతున్నారని ఆయన ప్రశ్నించారు.

# బాపట్ల జిల్లాలో ఘనంగా యోగాసన ఛాంపియన్షిప్ పోటీలు..

## ఆరోగ్యవంతమైన సమాజానికే యోగా మార్గం...

**బాపట్ల : ఆగష్టు 23 ( ప్రజా వీక్షణం )**

బాపట్ల జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక చీలు రోడ్డులోని 'ఈకో హౌస్'లో ఆదివారం యోగాసన ఛాంపియన్షిప్-2026 పోటీలు అత్యంత వైభవంగా మరియు ఉత్సాహ ంగా నిర్వహించారు.మానవతా స్వచ్ఛంద సంస్థ చైర్మన్ మరియు బత్తుల వెంకట సుబ్బమ్మ ఢ కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. బి. శరత్ బోసు ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి ఆధునిక సమాజంలో మనుషులు ఎదుర్కొంటు న్న ఒత్తిడిని తట్టుకోవడా నికి, రుగ్మతలను తరిమికొ ట్టడానికి యోగా ఎంతగానో దోహదపడు తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగాను నిత్య జీవితంలో అలవర్చుకుని, క్రమం తప్పకుండా ఆసనాలు వేసినట్లయితే మొండి జబ్బులు కూడా నయమవు తాయని, తద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఆయన పిలుపునిచ్చారు.ఈ ఛాంపియ న్షిప్ పోటీల్లో వివిధ వయసుల వారికీ ప్రాధాన్యతనిస్తూ సబ్ జూనియర్స్, జూనియర్స్ గర్ల్స్, జూనియర్ బాయ్స్, సీనియర్ బాయ్స్ మరియు మాస్టర్ మెన్ 'ఎ' విభాగాలలో హోరాహోరీగా పోటీలు నిర్వహించారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యోగా సాధకులు తమ ప్రతిభను చాటుకున్నారు. పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గెలుపొందిన విజేతలకు నిర్వాహకులు ఘనంగా ప్రశంసా పత్రాలు అందజేసి ,బహుమతులతో సత్కరించారు.ఈ కార్యక్రమానికి యోగి వేమన హఠ యోగ సాధనా మందిర్ వ్యవస్థాపకులు యోగ గురువు అల్లాడి రవికుమార్ మాట్లాడుతూ యోగాసనం ఛాంపియన్షిప్-2026 గెలిచిన విజేతలు కావలిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హులని ఆ తరువాత జాతీయస్థాయిలో ధన్బాద్ లో జరిగే పోటీల్లో కూడా అర్హులని అల్లాడి రవికుమార్ తెలిపినారు. నిర్వాహకులు పిన్నిబోయిన శ్రీమన్నారాయణ కన్వీనర్గా, గురజాల శ్రీనివాసరావు వర్కింగ్ ప్రెసిడెంట్గా వ్యవహరించగా, అల్లాడి రవికుమార్ జనరల్ సెక్రటరీ మరియు చీఫ్ జడ్జ్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. పోటీల నిర్వహణలో భాగంగా గుంటూరుకు చెందిన కే. శ్రీలలిత,నూజివీడుకు చెందిన ఎం. జ్యోతి కుమారి,బాపట్ల గురజాల శ్రీనివాసరావు, అగిరిపల్లికి చెందిన బి. శామ్యుల్ రావు మరియు బి. పద్మ శ్రీ లత లు నిష్పక్షపాతంగా వ్యవహరించి న్యాయ నిర్ణేతలుగా తమ సేవలను అందించారు.ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ గురజాల శ్రీనివాసరావు మరియు యోగ గురువు అల్లాడి రవికుమార్ మాట్లాడుతూ,ఈ పోటీల్లో గెలుపొందిన ప్రతిభావంతులు బాపట్ల జిల్లాలో యోగా అసోసియేషన్ ద్వారా అందరినీ భాగస్వాములు చేస్తూ విద్యార్థులకు, పెద్దలకు మేలు జరిగేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షులు దేవరకొండ రాము,మరుప్రోలు వారి పాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని అమీరిశెట్టి రమాదేవి, ఆర్.పవన్ కుమార్ (పి.ఇ.టి, కాకుమాను ),పి.శాంత కుమారి (పి.ఇ.టి, బాపట్ల) ,ఎం.లక్ష్మీ తిరుపతమ్మ (నర్సాయపాలెం, డా. బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాల) తదితర ఉపాధ్యాయులు తమ పాఠశాలల విద్యార్థులను, యోగా సాధకులను ఈ పోటీలకు తీసుకువచ్చి విజయవంతం చేయడంలో తమ వంతు సహకారాన్ని అందించారు. యోగి వేమన యోగా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో మన్నే శ్రీనివాసరావు, రమేష్ మాజీ సైనికులు మురళీకృష్ణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగ గురువులు అల్లాడి రవికుమార్ ని శాలువ,పూలతో ఘనంగా సన్మానించారు.




# ఐతవరం గ్రామంలో ఘనంగా ముత్యాలమ్మ పోతురాజు దేవస్థానం భూమి పూజ

**ఐతవరం, ఆగస్టు 23 (ప్రజా వీక్షణం):**

ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం ఐతవరం గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గ్రామ ఆధ్యాత్మిక అభివృద్ధిలో భాగంగా నూతన ముత్యాలమ్మ పోతురాజు దేవస్థానం నిర్మాణానికి ఆదివారం ఘనంగా భూమి పూజ మరియు శంకుస్థాపన మహోత్సవం నిర్వహించారు.ఈ పవిత్ర కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు శ్రీ వసంత నాగేశ్వరరావు, కూటమి నేతలతో కలిసి స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ నూతన దేవస్థాన భూమి పూజ మహోత్సవంలో గ్రామ ప్రజలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. నూతన దేవస్థానం నిర్మాణం త్వరితగతిన పూర్తై, గ్రామ ప్రజలకు ఆధ్యాత్మికంగా మరింత ఉపయోగకరంగా ఉండాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. అలాగే గ్రామంలో భక్తి, ఆధ్యాత్మికతతో పాటు ఐక్యతను పెంపొందించేలా అన్ని దేవస్థానాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని నాయకులు స్పష్టం చేశారు.



# ప్రజా సంక్షేమమే ధ్యేయం





## -- చంద్రుగొండ పర్యటనలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**చంద్రుగొండ ఆగష్టు 24(ప్రజా వీక్షణం)**

చంద్రుగొండ మండల పరిధిలోని గుర్వాయిగూడెం,రావికంపాడు గ్రామాలలో అశ్వారావుపేట శాసనస భ్యులు జారె ఆదినారాయణ ఈరోజు విస్తృతంగా పర్యటించారు. గుర్వాయి గూడెం గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి కాబడి నిర్వహించిన గృహప్రవేశ మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు .అనంతరం రావికంపాడు గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించిన గ్రామ దేవతల బోనాల ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదే గ్రామానికి చెందిన పాయం మాధవి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు అందించారు.పర్యటనలో భాగంగా ఇటీవల హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొంది నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న రామిశెట్టి నరసింహస్వామిని, అలాగే చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి పొందుతున్న షేక్ అమీర్‌ను వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు.అలాగే ఇటీవల కాంగ్రెస్ పార్టీ గ్రామ సేవాదళ్ అధ్యక్షులు శ్రీ రేఖం నరేష్ మాతృమూర్తి దివంగత రేఖాం కాంతమ్మ మృతి చెందిన సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు, కుటుంబ సభ్యులను పరామర్శించి తన గాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ప్రజల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శుభకార్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

## నూతన వధూవరులకు ఆశీస్సులు.. నూతన గృహప్రవేశానికి శుభాకాంక్షలు

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 23, (ప్రజా వీక్షణం)**

మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు బుధవారం పలు శుభకార్యాల్లో పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన వివాహ వేడుకలు, పుట్టు పంచల కార్యక్రమం, నూతన గృహప్రవేశ వేడుకలకు హాజరై ఆయా కుటుంబ సభ్యులను పరామర్శించి, శుభాకాంక్షలు తెలిపారు.ప్రగతినగర్‌లోని నాన్ కన్వెన్షన్ హాల్‌లో బౌరంపేట సింహపురి కాలనీకి చెందిన సత్యనారాయణ రెడ్డి కుమారుడి పుట్టు పంచల కార్యక్రమానికి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం గండిమైసమ్మలోని వేదిక ఫంక్షన్ హాల్‌లో బౌరంపేటకు చెందిన రావల్కోలు మహేష్ కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.కొంపల్లిలోని హైందవ గౌరీక్ ఫంక్షన్ హాల్‌లో దూలపల్లికి చెందిన బర్మా వెంకటేష్ కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. దూలపల్లిలోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో గురాల ఆంజనేయులు యాదవ్ కుమారుడి వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం పటాన్‌చెరు నియోజకవర్గంలోని బీరంగూడకు చెందిన అత్తేలి ఈశ్వర్‌రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు.. కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయా కుటుంబాల సభ్యులతో ఆత్మీయంగా మమేకమై వారి శుభకార్యాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. ఆయా కుటుంబాలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా 'ఈగాలే ఛాలెంజ్'

## - డీసీపీ లక్ష్మీనారాయణ

**నందిగామ ఆగష్టు 23(ప్రజా వీక్షణం)**

నందిగామ పోలీసుల ఆధ్వర్యంలో నందిగామ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మాదక ద్రవ్యాల వినియోగం, విక్రయాలకు వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో 'ఈగాలే ఛాలెంజ్' కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విజయవాడ రూరల్ డీసీపీ బి. లక్ష్మీనారాయణ (ఐపీఎస్) ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా, కుటుంబ వ్యవస్థను మరియు సామాజిక శాంతిభద్రతలను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని హెచ్చరించారు. ముఖ్యంగా యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం దృష్టి సారించాలని సూచించారు.మాదక ద్రవ్యాల రహిత సమాజం మనందరి బాధ్యత అని పేర్కొంటూ, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోలీసులు మాత్రమే కాకుండా ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని డీసీపీ పిలుపునిచ్చా రు. తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలను వినియోగించే, విక్రయించే మరియు సరఫరా చేసే వ్యక్తుల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించే వారి వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు .సమాజా న్ని డ్రగ్స్ మహమ్మారి నుండి కాపాడేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరుతూ డీసీపీ ప్రత్యేకంగా ఓపెన్ ఛాలెంజ్ ప్రకటించారు. డ్రగ్స్ వినియోగించే వారి గురించి సమాచారం అందించిన వారికి రూ. 1,500 నగదు బహుమతి, మాదక ద్రవ్యాలను విక్రయించే వారి గురించి సమాచారం అందించిన వారికి రూ. 5,000 నగదు బహుమతి అందజేయబడుతుంది. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు మరియు వినియోగంపై సమాచారం ఉన్న ప్రతి ఒక్కరూ ధైర్యంగా పోలీసులకు తెలియజేయాలని కోరారు.అనంతరం నందిగామ టౌన్ సీఐ పి. శ్రీను మాట్లాడుతూ, నందిగామ పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాల వినియోగం, విక్రయాలను అరికట్టేందుకు పోలీసులు నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారని తెలిపారు. యువతను మాదక ద్రవ్యాల వైపు ఆకర్షించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని, డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా విద్యార్థులు, యువతలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, ప్రజలు పోలీసులకు సహకరించి మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో నందిగామ టౌన్ ఎస్సై కె . సూర్యవంశీ, నందిగామ పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామ ప్రజలు మరియు ఇతరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ కలల సహకారమే ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యం..





## గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్..

**దేవరకద్ర , ఆగస్టు 23 ప్రజావి క్షణం**

దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ కలలుగన్న పేదల సంక్షేమం, సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, అన్నారు. ఆదివారం నియోజకవర్గ పరిధిలో కౌకుంట్ల మండల పరిధిలోని వెంకంపల్లి, ఇస్రాంపల్లి, పేరూరు, రేకులం పల్లి , ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన గృహాల్లో గృహప్రవేశాలు చేయించి, లబ్ధిదారులకు కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన తెలిపారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.. నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు .ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుని గృహప్రవేశం చేస్తున్న కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తోందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకుని కుటుంబాలు సంతోషంగా జీవించాలనిఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, పేరూరు సర్పంచ్ శృతి అరవింద్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# భారత ఉపరాష్ట్రపతి నూజివీడు పర్యటన: ఘనంగా ఏర్పాట్లు పూర్తి





## అత్యంత అప్రమత్తంగా అధికార యంత్రాంగం

**ముసునూరు ఆగస్టు 23( ప్రజా వీక్షణం )**

భారత ఉపరాష్ట్రపతి శ్రీ సి.పి. రాధాకృష్ణన్ ఈనెల 24వ తేదీ నూజివీడు నియోజకవర్గం ముసునూరు మండలం ముసునూరులోని గౌర్మెటు పాప్‌కార్నికా సంస్థ ఆధ్వర్యంలో నూతన పాప్‌కార్న్ సీడ్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ పర్యటన ఏర్పాట్లను రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి స్వయంగా పరిశీలించి, అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతితో పాటు రాష్ట్ర గవర్నరు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లు పాల్గొంటారని మంత్రి తెలిపారు. వీరితో పాటు పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు హాజరవుతారు. పాప్‌కార్న్ ఉత్పత్తికి కృషిచేస్తున్న రైతులు, భాగస్వాములను ఈ వేదికపై ఉపరాష్ట్రపతి ఘనంగా సన్మానిస్తారని వెల్లడించారు. వివిధ పంటలు పండించడంలో భారతదేశంలోనే నూజివీడు నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు వచ్చిందని, మామిడి, కొబ్బరి, వరి, పామాయిల్, కోకో, మొక్కజొన్న, అరటి, పొగాకు తదితర పంటలను పండిస్తూ ఈ ప్రాంతాన్ని రైతన్నలు ఆదర్శంగా నిలిపారని అభినందించారు. ఇక్కడ ఉత్పత్తి చేసే పాప్‌కార్నియాను దేశంలోని వివిధ రాష్ట్రాలకు మాల్స్, మల్టీప్లెక్స్‌లు, సినిమా థియేటర్లకు పంపేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఉపరాష్ట్రపతి సభావేదికకు వచ్చే ప్రజలు, రైతులకు, మీడియా ప్రతినిధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ, పర్యటన ఏర్పాట్లు అన్నీ పూర్తిచేశామని, చిన్న చిన్న పనులు ఉన్నప్పటికీ సాయంత్రానికల్లా పూర్తిచేసి ఫిట్‌నెస్ సర్టిఫికెట్లతో నివేదికలు ఇవ్వాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఎక్కడా ఎలాంటి పొరపాటు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ మాట్లాడుతూ, హెలిప్యాడ్, కాన్వాయ్, పార్కింగ్ స్థలాలు, అన్ని మార్గాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అసాధారణ భద్రతా ఏర్పాట్లు పూర్తిచేశామని తెలిపారు. పర్యటన పూర్తయ్యి ఉపరాష్ట్రపతి తిరిగి వెళ్లేవరకు నిరంతరం భద్రతా చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర మంత్రితో పాటు ఐజిపి జి.వి.జి. అశోక్ కుమార్, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్వరరావు, జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె. అభిషేక్ గౌడ, అసిస్టెంటు కలెక్టరు సి.హెచ్. శ్రావణ్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, జిల్లా అటవీశాఖ అధికారి పి.వి. సందీప్ రెడ్డి, జెడ్పీ సీఈవో పి. జగదాంబ, ఆర్‌డబీ ఎస్ఈ కె. విజయరత్నం, పంచాయతీరాజ్ శాఖ ఎస్ఈ జెడ్. రమేష్, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా. యు. శోభ, కేంద్ర, రాష్ట్ర భద్రతా అధికారులు, గౌర్మెటు పాప్‌కార్నికా కంపెనీ ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# కైకలూరులో ఘనంగా “కూటమి ప్రభుత్వం రెండేళ్ళ నమ్మకం” కార్యక్రమం..

## ఆచవరం(ఆనందరావు పేట)లో ఇంటింటికి కరపత్రాల పంపిణీ

**ఏలూరు జిల్లా, ఆగస్ట్ 23 ( ప్రజా వీక్షణం ):**

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం ఆచవరం(ఆనందరావు పేట) గ్రామంలోని 169వ బూత్‌లో “కూటమి ప్రభుత్వం రెండేళ్ళ నమ్మకం” అభివృద్ధి – సంక్షేమం ‘ఇంటింటికి తెలుగుదేశం’ కార్యక్రమం అత్యంత వైభవంగా మరియు విజయవంతంగా నిర్వహించబడింది.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు – ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వహక అధ్యక్షులు – విద్య, ఐ.టి, మానవవనరుల శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ అడుగుజాడల్లో, వారి సుపరిపాలనా సారథ్యంలో ఈ కార్యక్రమం కొనసాగుతోంది.క్లస్టర్–5 కన్వీనర్ పోలవరపు లక్ష్మీరాణి పర్యవేక్షణలో సాగిన ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పి.రాధకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ, గ్రామ టిడిపి అధ్యక్షులు తలారి చిన సీతారామయ్య, జంగం భాస్కరరావు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు గ్రామస్థుల ప్రతి ఇంటికి వెళ్లి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్ల కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ



పథకాలు ప్రజలకు అందుతున్న తీరును అడిగి తెలుసుకుంటూ, ప్రజల్లో టీడీపీ నాయకులు ధైర్యాన్ని, భరోసాని నింపారు. గ్రామంలో పండగ వాతావరణంలో సాగిన ఈ కార్యక్రమంలో స్థానిక కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బాచుపల్లిలో వైభవంగా బోనాల వేడుకలు

## అమ్మవారి అనుగ్రహం ప్రజలందరిపై సంపూర్ణంగా ఉండాలి: ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ , ఆగస్టు 23, (ప్రజా వీక్షణం):**

శ్రావణమాస బోనాల పండుగను పురస్కరించుకొని బాచుపల్లి, రాజీవ్‌గాంధీనగర్, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయాల్లో బోనాల వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై నల్లపోచమ్మ, రేణుక ఎల్లమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్లకు బోనాలు సమర్పించి ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో పాటు నియోజకవర్గం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ.. అమ్మవారి దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని అన్నారు. నల్లపోచమ్మ, రేణుక ఎల్లమ్మ తల్లుల ఆశీస్సులు ప్రజలందరిపై సంపూర్ణంగా ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. శ్రావణమాస బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, భక్తిశ్రద్ధలతో అమ్మవార్లను కొలుచుకోవడం ఆనవాయితీగా వస్తోందని పేర్కొన్నారు. బాచుపల్లి ప్రాంతంలో నిర్వహించిన బోనాల వేడుకల్లో మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. భక్తుల కోలాహలంతో ఆయా ప్రాంతాలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ, మాజీ కార్పొరేటర్లు కాసాని సుధాకర్, ఆగం రాజు, గాజుల సుజాత, మాజీ కో–ఆప్షన్ సభ్యులు సలీం, చంద్రగిరి సతీష్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రగతినగర్‌లో మెగా రక్తదాన శిబిరం

## ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలి: ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 23, (ప్రజా వీక్షణం):**

నిజాంపేట్: రక్తదానం ఆపదలో ఉన్న మరో వ్యక్తికి ప్రాణదానంతో సమానమని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రగతినగర్‌లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో, మదీనాగూడ ఆదిత్య బ్లడ్ సెంటర్ సౌజన్యంతో నిర్వహించిన మెగా రక్తదాన, ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారికి అభినందనలు తెలిపారు. శిబిరంలో సుమారు 150 మంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో పలువురు స్థానికులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఎంతోమంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాంటి సమయంలో ఒకరు ఇచ్చే రక్తం మరొకరి ప్రాణాలను కాపాడుతుందని అన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ బాధ్యతగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేయడం వల్ల ఎలాంటి నష్టం ఉండదని, సమాజ సేవలో భాగంగా ప్రతి ఒక్కరూ రక్తదాన శిబిరాలను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, ఐవీఎఫ్ ప్రగతినగర్ సభ్యులు చిట్టుమల్ల అజయ్‌కుమార్, టి.సంతోష్‌కుమార్, కె.భార్గవ్, వై.సతీష్‌కుమార్, పి.సనత్‌కుమార్, కె.రాంబాబు, జి.సప్తగిరి, బి.భరత్‌కుమార్, పి.పవన్‌కుమార్, ఎస్.మనీష్‌కుమార్, టి.నికేష్‌కుమార్, ఎన్.హరికృష్ణ, ఎన్.పూర్ణచందర్, బీఆర్ఎస్ మహిళా నాయకురాలు కృష్ణమంజరి, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆటో బంద్‌ను విజయవంతం చేయండి.

## ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి..

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 23 (ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో ఆటో డ్రైవర్ల సమస్యలపై నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆగస్టు 24న చేపట్టనున్న ఆటో బంద్‌ను విజయవంతం చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ముంజం ఆనంద్ కుమార్ పిలుపునిచ్చారు. ఆటో డ్రైవర్లపై పెరుగుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లకు ఎల్ఎంవీ డ్రైవింగ్ లైసెన్స్ విధానం, ఆటోలపై రహదారి పన్ను తదితర భారాల నుంచి రాయితీలు కల్పించాలని, డ్రైవింగ్ లైసెన్స్, ఫిట్‌నెస్ తదితర చార్జీలను తగ్గించాలని కోరారు. అలాగే ఆటో డ్రైవర్లకు రూ. 12,000 ఆర్థిక సహాయం అందించాలని, రక్షణ కోసం యూనిఫాం, అవసరమైన భద్రతా సౌకర్యాలు కల్పించాలని, పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా ఆటో మీటర్ చార్జీలు సవరించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల వేధింపుల నుంచి ఆటో డ్రైవర్లను రక్షించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఆటో డ్రైవర్ల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న ఆగస్టు 24 ఆటో బంద్‌లో ఆటో డ్రైవర్లు, కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ముంజం ఆనంద్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త శ్రీనివాసరావు, ఆటో డ్రైవర్లు అబ్బాస్ ఖాన్, సురేష్, ఎం.డి. ఉస్మాన్, జమీల్, సత్యనారాయణ, రియాజ్ భాయ్, ఫెరోజ్, షౌకత్ భాయ్, షేక్ బాబా, రాజు, లక్ష్మణ్, జాకీర్, సంపత్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

# అక్రమ నిర్మాణాలకు 'సిస్టమ్' అండ ఉందా?

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 23, (ప్రజా వీక్షణం) :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పెరుగుతున్న అక్రమ నిర్మాణాల వ్యవహారం ఇప్పుడు సాధారణ నిర్మాణ ఉల్లంఘనల సమస్యను దాటి పాలనా వ్యవస్థ పనితీరుపైనే ప్రశ్నలు లేవనెత్తుతోంది. ప్రభుత్వాలు మారుతున్నా.. అధికారులు మారుతున్నా.. నిబంధనలు మారుతున్నా.. అక్రమ నిర్మాణాల జోరు మాత్రం తగ్గడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకవైపు ప్రభుత్వం అక్రమ నిర్మాణాలు, చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటిస్తుంటే.. మరోవైపు శివారు ప్రాంతాల్లో అనుమతులకు మించి నిర్మాణాలు కొనసాగుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**రెవెన్యూ నుంచి టౌన్‌ప్లానింగ్ వరకు ఎవరి బాధ్యత ఎంత? ఎవరి కలెక్షన్ ఎంత?**
**అనుమతుల పేరుతో అక్రమ నిర్మాణాల దందా!**
**చిన్న స్థలాల్లోనే బహుళ అంతస్తులు.. సెట్బ్యాక్‌లు మాయం.. సెల్లార్ల తవ్వకాలు యథేచ్ఛ!**
**ప్రభుత్వాలు మారుతున్నా.. 'సిస్టమ్' మాత్రం ఎందుకు మారడం లేదు?**

### 60 గజాల్లోనే మూడు.. నాలుగు అంతస్తులా?

స్థల విస్తీర్ణం తక్కువగా ఉన్నప్పటికీ భారీ నిర్మాణాలు చేపడుతున్న ఉదంతాలు కుత్బుల్లాపూర్ పరిధిలో కనిపిస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. స్థానికుల ప్రకారం కొన్ని ప్రాంతాల్లో 60 గజాల స్థలంలోనే మూడు, నాలుగు అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారని, 200 గజాల స్థలాల్లో ఐదు, ఆరు అంతస్తుల వరకు నిర్మాణాలు కొనసాగుతున్నాయని చెబుతున్నారు. మరికొన్ని చోట్ల వందల గజాల స్థలాల్లో సెల్లార్లను తవ్వుతూ నిబంధనలను పక్కనబెడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

### అయితే ఇక్కడ ప్రధాన ప్రశ్న ఒక్కటే.

### అనుమతి ఎంత? నిర్మాణం ఎంత?

అనుమతి పత్రంలో చూపించిన నిర్మాణానికి, క్షేత్రస్థాయిలో జరుగుతున్న నిర్మాణానికి మధ్య తేడా ఉంటే దానిని గుర్తించాల్సిన బాధ్యత ఎవరిది? నిర్మాణం ప్రారంభమైన వెంటనే తనిఖీ చేయాల్సిన అధికారులు ఎక్కడ? ఫిర్యాదులు వచ్చిన తర్వాతే కదులుతారా? లేక నిర్మాణం పూర్తయ్యే వరకు వేచి చూస్తారా?

ప్రభుత్వ "టీజీ–బి పాస్" వ్యవస్థలో భవన అనుమతులు ఆన్‌లైన్‌లో ప్రాసెస్ అవుతాయని, అనుమతులు నిబంధనలకు అనుగుణంగా ఉండాలని స్పష్టంగా పేర్కొంది. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలపై రద్దు, జరిమానా, కూల్చివేత వంటి చర్యలకు కూడా వ్యవస్థలో నిబంధనలు ఉన్నాయి.

అయితే నిబంధనలు ఉన్న చోటే వాటి అమలు ప్రశ్నార్థకమైతే.. ఆన్‌లైన్ అనుమతుల ప్రయోజనం ఏమిటన్నది ప్రజల ప్రశ్న.

### సెట్బ్యాక్ ఎక్కడ? ఇంకుడు గుంతలు ఎక్కడ?

నిర్మాణానికి అనుమతి ఉందని చెప్పడం మాత్రమే సరిపోదు. అనుమతి ఇచ్చిన మ్యాప్ ప్రకారం నిర్మాణం జరుగుతోందా? అన్నదే అసలు విషయం.

కొన్ని నిర్మాణాల్లో రోడ్డు వైపు, పక్కల వైపు, వెనుక భాగంలో వదలాల్సిన స్థలాన్ని వదలకుండా నిర్మాణాలు చేపడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొన్ని చోట్ల భవనం చుట్టూ కనీస స్థలం కూడా కనిపించకపోవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

300 గజాల స్థలమైతే ఎంత సెట్బ్యాక్?
200 గజాలైతే ఎంత?
ఎన్ని అంతస్తులకు అనుమతి?
ఎంత ఎత్తు వరకు నిర్మించాలి?
పార్కింగ్ ఎక్కడ?
ఇంకుడు గుంత ఎక్కడ?
ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తున్నారా?

ఇలాంటి ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సింది నిర్మాణదారుడు మాత్రమే కాదు.. అనుమతులు పరిశీలించే వ్యవస్థ కూడా.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణ అనుమతులు భూమి విస్తీర్ణం, భవనం ఎత్తు, వినియోగం, రోడ్డు వెడల్పు తదితర అంశాలతో అనుసంధానమై ఉంటాయి. అధిక విస్తీర్ణం లేదా ఎత్తు ఉన్న నిర్మాణాలకు ప్రత్యేక అనుమతి ప్రక్రియ కూడా ఉంది.

అందువల్ల "పర్మిషన్ ఉంది" అనే ఒక్క మాటతో అన్ని నిబంధనల ఉల్లంఘనలకు చట్టబద్ధత వచ్చినట్టుగా భావించడం కుదరదు.

### మ్యాప్ ఒకటి.. నిర్మాణం మరొకటి?

అక్రమ నిర్మాణాల వ్యవహారంలో అత్యంత తీవ్రమైన ఆరోపణల్లో ఒకటి మ్యాప్‌ల మార్పులు.

స్థానికుల ఆరోపణల ప్రకారం మొదట చూపించిన ప్లాన్‌కు, ప్రస్తుతం నిర్మాణంలో కనిపిస్తున్న పరిస్థితికి తేడాలు ఉన్న సందర్భాలు ఉన్నాయని చెబుతున్నారు. నిర్మాణం పూర్తయ్యే సమయంలో లేదా చర్యలు తీసుకునే పరిస్థితి వచ్చినప్పుడు సవరించిన మ్యాప్‌లు, కొత్త అనుమతులు, మార్పులు చూపిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### ఇది నిజమైతే అది సాధారణ ఉల్లంఘన కాదు.

మొదట ఏ ప్లాన్‌కు అనుమతి వచ్చింది?
తర్వాత ఏ మార్పులు చేశారు?
మార్పులకు ఎవరు అనుమతి ఇచ్చారు?
ఆన్‌లైన్ రికార్డుల్లో పాత మ్యాప్, కొత్త మ్యాప్ ఏమి చెబుతున్నాయి?
నిర్మాణం జరిగిన తేదీకి అనుమతి తేదీ సరిపోతుందా?

ఈ ప్రశ్నలకు సమాధానాలు బయటపడితే అసలు వ్యవహారం వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

"టీజీ–బి పాస్" నిబంధనల ప్రకారం తప్పుడు సమాచారం లేదా వాస్తవాల వక్రీకరణతో అనుమతి పొందినట్లయితే అనుమతిని రద్దు చేసి, నిర్మాణంపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

### 'పర్మిషన్ ఉంది.. మా వెనుక పెద్దలు ఉన్నారు' అనే ధీమా ఎందుకు?

స్థానికుల నుంచి వినిపిస్తున్న మరో ఆందోళనకరమైన అంశం నిర్మాణదారుల ధీమా.

"మా దగ్గర పర్మిషన్ ఉంది.. అధికారులతో మాట్లాడుకున్నాం.. మా వెనుక రాజకీయ నాయకులు ఉన్నారు.. ఎవరూ ఏమీ చేయలేరు" అంటూ కొందరు నిర్మాణదారులు బహిరంగంగా మాట్లాడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### ఇలాంటి మాటలు నిజమా? కాదా? అన్నది విచారణలో తేలాల్సిందే.

కానీ ఒకవేళ అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్నా.. అధికారులు చర్యలు తీసుకోకపోతే మాత్రం అధికార యంత్రాంగం పాత్రపై ప్రశ్నలు రావడం సహజం.

అక్రమ నిర్మాణం ప్రారంభమైన మొదటి రోజే అడ్డుకోవచ్చు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతోందని గుర్తించిన వెంటనే నోటీసు ఇవ్వవచ్చు. అవసరమైతే నిర్మాణాన్ని నిలిపివేయవచ్చు. కానీ నిర్మాణం పూర్తయ్యే వరకు చూస్తూ.. చివర్లో చర్యలు తీసుకోవడం వల్ల ప్రభుత్వానికి, ప్రజలకు కలిగే నష్టం మరింత పెరుగుతుంది.

### రెవెన్యూ.. మున్సిపల్.. టౌన్‌ప్లానింగ్.. ఎవరి బాధ్యత ఎంత?

కుత్బుల్లాపూర్‌లో నిర్మాణాల వ్యవహారం ఒక్క శాఖకు సంబంధించినది కాదు.

భూమి హక్కులు, భూ వినియోగం, నిర్మాణ అనుమతులు, లేఅవుట్లు, రోడ్లు, చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూములు.. ఇలా ఒక్కో అంశానికి సంబంధించి వేర్వేరు శాఖల పాత్ర ఉంటుంది.

### అందుకే ప్రశ్న మరింత పెద్దది.

ఒక అక్రమ నిర్మాణం ఎలా మొదలవుతుంది?
ఎవరూ చూడకుండా పునాది ఎలా పడుతుంది?
సెల్లార్ ఎలా తవ్వబడుతుంది?
అంతస్తులు ఎలా పెరుగుతాయి?
విద్యుత్, నీటి కనెక్షన్లు ఎలా వస్తాయి?
ప్రాపర్టీ సంబంధిత వ్యవహారాలు ఎలా కొనసాగుతాయి?

ఒక శాఖ తప్పించుకుంటే మరో శాఖలోని పర్యవేక్షణ దానిని గుర్తించాలి. కానీ అన్ని దశల్లోనూ పర్యవేక్షణ విఫలమైతేనే అక్రమ నిర్మాణం పూర్తిస్థాయికి చేరుతుందని నిపుణులు చెబుతున్నారు.

అందుకే అక్రమ నిర్మాణాన్ని కేవలం నిర్మాణదారుడి తప్పిదంగా కాకుండా.. మొత్తం ఎన్‌ఫోర్స్‌మెంట్ వ్యవస్థ పనితీరుగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

అవుట్‌సోర్సింగ్ సిబ్బంది నుంచి సీనియర్ అధికారుల వరకు? క్షేత్రస్థాయిలో పరిశీలన చేసే సిబ్బంది, ఫీల్డ్ సిబ్బంది, టౌన్‌ప్లానింగ్ సిబ్బంది, ఉన్నతాధికారులు.. ప్రతి స్థాయిలో బాధ్యతలు స్పష్టంగా ఉండాలి.

అక్రమ నిర్మాణం కళ్ల ముందే కనిపిస్తున్నా చర్యలు ఎందుకు ఆలస్యమవుతున్నాయి?

### ఫిర్యాదు వచ్చిన తర్వాత మాత్రమే ఎందుకు స్పందిస్తున్నారు?

చర్యలు తీసుకున్న కేసుల్లో కూడా నిర్మాణం ఇప్పటికే భారీగా పూర్తయిన తర్వాతే అధికారులు ఎందుకు మేల్కొంటున్నారు?

ఇలాంటి ప్రశ్నలకు సంబంధిత శాఖలు బహిరంగంగా సమాధానం చెప్పాల్సిన సమయం వచ్చింది.

"మాకు తెలియదు" అనే సమాధానం ఇక సరిపోదు.

ప్రభుత్వ ఆదాయానికి గండి.. ప్రజలకు ప్రమాదం

అక్రమ నిర్మాణం వల్ల నష్టం కేవలం ప్రభుత్వ ఆదాయానికే కాదు.

నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు పెరిగితే రోడ్లపై ట్రాఫిక్ ఒత్తిడి పెరుగుతుంది. డ్రైనేజీ వ్యవస్థపై భారం పడుతుంది. వర్షపు నీటి పారుదల సమస్యలు తలెత్తుతాయి. పార్కింగ్ స్థలాలు లేక రోడ్లపైనే వాహనాలు నిలిచే పరిస్థితి ఏర్పడుతుంది.

సెట్బ్యాక్‌లు లేకుండా భవనాలు నిర్మిస్తే అగ్నిప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో రక్షణ చర్యలకు కూడా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుంది.

ఇంకుడు గుంతలు, వర్షపు నీటి నిర్వహణ వంటి నిబంధనలు పాటించకపోతే భవిష్యత్‌లో భూగర్భ జలాలపై ప్రభావం పడే ప్రమాదం ఉంటుంది.

అంటే ఒక అక్రమ నిర్మాణం వెనుక ఒక కుటుంబం సమస్య కాదు.. మొత్తం ప్రాంతానికి సంబంధించిన పట్టణ ప్రణాళిక సమస్య దాగి ఉంటుంది.













### హైడ్రా వచ్చిందంటే అన్నీ ఆగిపోయినట్టేనా?

ప్రభుత్వం "హైడ్రా" ద్వారా చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూములు, ఆక్రమణలపై చర్యలకు ప్రాధాన్యం ఇస్తోంది. కూకట్‌పల్లి నల్లచెరువు పునరుద్ధరణను కూడా ప్రభుత్వం 2026లో ప్రస్తావించింది. చెరువులు, నాలాల ఆక్రమణలను తొలగించడం, పట్టణ ప్రాంతాలను మెరుగుపరచడం ప్రభుత్వ లక్ష్యాల్లో భాగమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

### అయితే "హైడ్రా" కొన్ని ఆక్రమణలను తొలగిస్తే సరిపోతుందా?

ఆక్రమణకు దారితీసిన పరిస్థితులను ముందుగానే అడ్డుకోవాల్సిన స్థానిక సంస్థల వ్యవస్థ ఏమి చేస్తోంది?
చెరువు లేదా నాలా పరిధిలో నిర్మాణం రావడానికి ముందే రికార్డుల్లో ఉన్న భూమి స్థితిని అధికారులు పరిశీలించలేరా?
నిర్మాణం మొదలైన వెంటనే చర్యలు తీసుకోలేరా?

కూల్చివేత అనేది చివరి దశ కావాలి. అక్రమ నిర్మాణం మొదలయ్యే ముందే అడ్డుకోవడమే అసలు పరిపాలనా సామర్థ్యం.

ప్రభుత్వాలు మారుతున్నాయి.. 'సిస్టమ్' మాత్రం ఎందుకు మారడం లేదు?

ఇదే ఇప్పుడు ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తికి ప్రధాన కారణం.

ప్రభుత్వం మారుతుంది. మంత్రులు మారుతారు. అధికారులు మారుతారు. కొత్త జీవోలు వస్తాయి. కొత్త విధానాలు వస్తాయి. ఆన్‌లైన్ అనుమతుల వ్యవస్థ వస్తుంది.

కానీ క్షేత్రస్థాయిలో అక్రమ నిర్మాణాలు కొనసాగితే ప్రజలు ఎవరిని నమ్మాలి?

తెలంగాణ ప్రభుత్వం స్వయంగా "టీజీ–బి పాస్" ద్వారా పారదర్శకత, సమయపాలన, బాధ్యత పెంచడం, అవినీతికి అవకాశం తగ్గించడం లక్ష్యాలుగా పేర్కొంది.

అయితే వ్యవస్థ ఆన్‌లైన్‌లోకి వెళ్లినా.. అక్రమ నిర్మాణం ఆఫ్‌లైన్‌లో ఎలా పెరుగుతోంది?

ఇదే అసలు ప్రశ్న.

### 'డబ్బు లేకుండా పని జరగదు' అనే నమ్మకం ఎందుకు ఏర్పడింది?

అత్యంత ప్రమాదకరమైన పరిణామం ఇదే.

ప్రజల్లో ఒక వర్గానికి "డబ్బులు ఇవ్వకుండా ప్రభుత్వ కార్యాలయంలో పని జరగదు" అనే భావన ఏర్పడితే అది ఏ ప్రభుత్వానికైనా తీవ్రమైన హెచ్చరిక.

అయితే లంచాలు తీసుకుంటున్నారనే ఆరోపణలు వచ్చిన ప్రతి అధికారిపై నిర్ధారణ లేకుండా ముద్ర వేయడం కూడా సరికాదు. అందుకే ప్రతి ఆరోపణపై స్వతంత్ర విచారణ, ఫైళ్ల పరిశీలన, ఆన్‌లైన్ రికార్డుల ఆడిట్, నిర్మాణ అనుమతుల ఫీల్డ్ వెరిఫికేషన్ అవసరం.

నిజంగా ఎవరు తప్పు చేశారు?
ఎవరు అక్రమ నిర్మాణానికి సహకరించారు?
ఎక్కడ నిబంధనలు ఉల్లంఘించబడ్డాయి?
ఎక్కడ అనుమతి ఇచ్చారు?
ఎక్కడ తనిఖీ విఫలమైంది?
ఎక్కడ చర్య ఆలస్యమైంది?

### ఈ ప్రశ్నలకు పత్రాలతో సమాధానం చెప్పాలి.

ఇక 'కూల్చివేత' కాదు.. 'అక్రమ నిర్మాణానికి ముందే బ్రేక్' కావాలి

ప్రభుత్వం నిజంగా అక్రమ నిర్మాణాలను అరికట్టాలంటే కేవలం కూల్చివేతలతో సమస్య పరిష్కారం కాదు.

నిర్మాణం ప్రారంభమైన వెంటనే డిజిటల్ మానిటరింగ్ ఉండాలి. అనుమతి మ్యాప్, క్షేత్రస్థాయి నిర్మాణం రెండింటినీ నిరంతరం పోల్చాలి. ఫిర్యాదులపై సమయపరిమితిలో చర్య తీసుకోవాలి. అనుమతులు ఇచ్చిన అధికారుల బాధ్యతను కూడా నమోదు చేయాలి.

అనుమతికి మించి నిర్మాణం చేసినవారిపై చర్య తీసుకున్నట్లే.. ఉల్లంఘన కనిపించినా చర్య తీసుకోని అధికారుల బాధ్యతను కూడా నిర్ధారించాలి.

లేకపోతే ఒక అక్రమ నిర్మాణాన్ని కూల్చి మరో పది నిర్మాణాలు పుట్టే పరిస్థితి కొనసాగుతూనే ఉంటుంది.

### ప్రజల ముందున్న ఐదు కీలక ప్రశ్నలు

1. అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిసినా అధికారులు ఎందుకు వెంటనే చర్యలు తీసుకోవడం లేదు?
2. ఒక నిర్మాణం పునాది దశ నుంచి అంతస్తుల దశకు చేరే వరకు పర్యవేక్షణ వ్యవస్థ ఎక్కడ ఉంది?
3. మొదటి మ్యాప్‌కు, తరువాత సమర్పించిన మ్యాప్‌కు తేడా ఉంటే దానిని ఎవరు పరిశీలిస్తున్నారు?
4. రాజకీయ లేదా అధికార ఒత్తిడి ఉందనే ఆరోపణలు వస్తే వాటిపై స్వతంత్ర విచారణ ఎందుకు జరగకూడదు?
5. అక్రమ నిర్మాణానికి సహకరించినట్లు తేలితే నిర్మాణదారుడితో పాటు సంబంధిత అధికారులపై కూడా సమానంగా చర్యలు తీసుకునే వ్యవస్థ ఎప్పుడు వస్తుంది?

### 'సిస్టమ్' మారాలి.. లేదంటే నగరం మూల్యం చెల్లించాలి!

కుత్బుల్లాపూర్ వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. జనాభా పెరుగుతోంది. అపార్ట్‌మెంట్లు, వాణిజ్య భవనాలు, నివాస నిర్మాణాలు విస్తరిస్తున్నాయి. ఇలాంటి సమయంలో పట్టణ ప్రణాళిక మరింత కఠినంగా ఉండాలి.

కానీ అభివృద్ధి పేరుతో నిబంధనలకు తూట్లు పొడిస్తే అది అభివృద్ధి కాదు.. భవిష్యత్ సమస్యలకు పునాది.

### అనుమతి ఉంటే అనుమతికి తగ్గట్టే నిర్మించాలి.

నిబంధనలు ఉంటే పాటించాలి.
ఉల్లంఘన ఉంటే చర్య తీసుకోవాలి.
అధికారం ఉంటే బాధ్యత కూడా ఉండాలి.
ప్రభుత్వ ఉద్యోగం ఉంటే ప్రజలకు జవాబుదారీతనం ఉండాలి.
రాజకీయ పదవి ఉంటే ప్రజల ప్రయోజనాల పట్ల బాధ్యత ఉండాలి.

నిర్మాణదారుడికి లాభం ఉండొచ్చు.. కానీ నగరానికి నష్టం కలిగించే హక్కు ఎవరికీ లేదు.

కుత్బుల్లాపూర్‌లో అక్రమ నిర్మాణాలపై వస్తున్న ఆరోపణలు నిజమా? కాదా? అన్నది సమగ్ర విచారణలో తేలాలి. కానీ ఆరోపణలు వచ్చిన ప్రతిసారి వాటిని పట్టించుకోకుండా వదిలేస్తే ప్రజల్లో వ్యవస్థపై నమ్మకం మరింత దెబ్బతింటుంది.

అందుకే ఇప్పుడు అవసరం మరో జీవో కాదు.. అమలు. మరో హామీ కాదు.. పర్యవేక్షణ. మరో కూల్చివేత కాదు.. ముందస్తు నిరోధం. మరో రాజకీయ ప్రకటన కాదు.. జవాబుదారీతనం.

అక్రమ నిర్మాణదారుడి చేతిలో నిబంధనలు ఓడకూడదు.

అధికారి చేతిలో ప్రజల నమ్మకం ఓడకూడదు. రాజకీయ అండ పేరుతో చట్టం బలహీనపడకూడదు.

### "అనుమతి ఉందా?" అనేది మాత్రమే కాదు..

"అనుమతికి తగ్గట్టే నిర్మించారా?" అన్న ప్రశ్నకు కూడా సమాధానం చెప్పాల్సిందే.

కుత్బుల్లాపూర్‌లో 'అక్రమ నిర్మాణాల రాజ్యం'పై సమగ్ర విచారణకు ప్రభుత్వం సిద్ధమా?

లేదా.. మరో భవనం పూర్తయ్యే వరకు వ్యవస్థ మళ్లీ మౌనంగానే ఉంటుందా?

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com

ప్రజావీక్షణం దినపత్రిక
GENERAL NEWS
24 సోమవారం ఆగస్టు 2026
9
www.prajaveekshanam.in

## న్యాయవాద సమాజానికి తీరని లోటు:.... సీనియర్ న్యాయవాది అన్నేపాక సుందర్ రావు మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి

**జగ్గయ్యపేట, ఆగస్టు 23 (ప్రజా వీక్షణం):**

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రముఖ సీనియర్ న్యాయవాది అన్నేపాక సుందర్ రావు అకస్మిక మృతి చెందడం పట్ల నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ కరిముల్లా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.కృష్ణా జిల్లాలో మంచి పేరున్న న్యాయవాదిగా, తన అద్భుతమైన వాగ్ధాటితో ప్రత్యేక గుర్తింపు పొందిన సుందర్ రావు ఇకలేరనే వార్త ఎంతో బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాద వృత్తిలో తనదైన ప్రత్యేక ముద్ర వేసుకుని, సహచర న్యాయవాదులతో ఎప్పుడూ సత్సంబంధాలు కొనసాగించిన సుందర్ రావు మృతి న్యాయవాద సమాజానికి తీరని లోటని కరిముల్లా కొనియాడారు.ఈ విషాద వార్త తెలిసిన వెంటనే తన ఇతర కార్యక్రమాలను పక్కన పెట్టి హుటాహుటిన జగ్గయ్యపేటకు చేరుకున్న షేక్ కరిముల్లా, సుందర్ రావు భౌతికకాయానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, సుందర్ రావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.



## అప్పలరాజుగూడెంలో ఉత్సాహంగా "ఇంటింటికీ తెలుగుదేశం" ప్రజా చైతన్య కార్యక్రమం...

### గడప గడప కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు గన్నిన సురేంద్ర నాథ్ చౌదరి

**అప్పలరాజుగూడెం:ఆగష్టు 23(ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం టి. నర్సాపురం మండలం పరిధిలోని అప్పలరాజుగూడెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన "ఇంటింటికీ తెలుగుదేశం" ప్రజా చైతన్య కార్యక్రమం పోలవరం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు గన్నిన సురేంద్రనాథ్ చౌదరి నేతృత్వంలో అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది. గ్రామంలోని ప్రతి ఇంటికీ నేరుగా వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించడంతో పాటు, వారి యోగక్షేమాలను నాయకులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాయకులు గ్రామ వీధుల్లో యాత్రగా తిరుగుతూ స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ కష్టాలు, సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలు లేవనెత్తిన ప్రతి అంశాన్ని శ్రద్ధగా ఆలకించి, వాటికి త్వరలోనే తగిన పరిష్కారాలు లభించేలా సంబంధిత అధికారులతో మాట్లాడి కృషి చేస్తామని ఘంటాపథంగా భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.అలాగే ?ఇదే సందర్భంలో ప్రభుత్వ ద్వారా అందుతున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సక్రమంగా అందుతున్నాయా లేదా అని నాయకులు ఆరా తీశారు. ప్రభుత్వ పథకాల వల్ల కలుగుతున్న ప్రయోజనాలను ప్రజలకు వివరించి, వాటిని



పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు గన్నిన సురేంద్రనాథ్ చౌదరి, మతుకుమిల్లి నాగేంద్ర కుమార్, వెంకటకృష్ణ, చల్లా సుబ్బారావు, వంశీ, జగన్, శ్రీకాంత్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## చినుకు పడితే కరెంటు ఉష్ కాకి..

### మరికల్ లో కోత.. దేవరకద్ర కు వాత..

### ఇదండీ మన దేవరకద్ర కరెంట్ పరిస్థితి ..

**దేవరకద్ర ఆగస్టు 23 ప్రజా విక్షణం**

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో చిన్నపాటి వర్షానికి చిన్నపాటి గాలి దులికి కరెంటు నిమిషంలోనే ఉష్ కాకి అవుతుంది. ప్రతిరోజు కరెంటు కోతలు తప్పడం లేదు. దీని వలన ప్రజలు వ్యాపారులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. చిన్నపాటి వర్షానికి మరికల్ సబ్ స్టేషన్ లో దేవరకద్ర కు వచ్చే సప్లై కోత విధించడంతో దానివలన దేవరకద్ర కు వాతలా మారింది. ఆదివారం రాత్రి చిన్నపాటి వర్షం పడడంతో కరెంటు లేకపోవడంతో గంటకు పైగా అంధకారంలో ఉన్నది. అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే కరెంటు సమస్యలు లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు ముక్త కంఠంతో కొరు తున్నారు.

## ఇంట్లోకి దూసుకొచ్చిన కొండచిలువ.. సురక్షితంగా పట్టుకున్న అటవీశాఖ సిబ్బంది...

**సిర్పూర్ కాగజ్ నగర్ ప్రతినిధి: ఆగస్టు 23( ప్రజా వీక్షణం న్యూస్)**





కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్‌పేట్ మండలం ఎల్లూర్ గ్రామంలో ఓ ఇంట్లోకి కొండచిలువ ప్రవేశించడంతో గ్రామస్తులు ఆందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న అటవీశాఖ రెస్క్యూ బృందం వెంటనే స్పందించి, ప్రత్యేక రెస్క్యూ పరికరాల సహాయంతో కొండచిలువను ఎలాంటి హాని కలగకుండా సురక్షితంగా పట్టుకుంది. అనంతరం కొండచిలువను సమీప రక్షిత అటవీ ప్రాంతంలో సురక్షితంగా వదిలిపెట్టారు. ఈ సందర్భంగా అటవీశాఖ సిబ్బంది గ్రామస్తులకు వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు. అడవి జంతువులు, కొండచిలువలు గ్రామాల్లో కనిపించినప్పుడు వాటిని హింసించకుండా వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ రెస్క్యూ కార్యక్రమంలో డివిజనల్ రేంజ్ అధికారి అస్మా, ఫారెస్ట్ బీట్ అధికారి సతీష్, యానిమల్ ట్రాకర్స్ రాజు, రామయ్య, నందు నాయక్, వసంత్ పాల్గొన్నారు.

## కార్మికులు సమ్మె బాట...!

### - అర్ధరాత్రి నుంచి ఆటోలు బంద్

### - నిలిచిపోనున్న రవాణా సేవలు

### - హామీలను పరిష్కరించాలని డిమాండ్

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 23(ప్రజా వీక్షణం):**

రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఇటు ఆటో డ్రైవర్లు అటు క్యాబ్, స్కూల్ వ్యాన్ డ్రైవర్లు సమ్మెబాట పట్టనున్నారు. అర్ధరాత్రి నుంచే రవాణా సేవలు నిలిచిపోనున్నాయి. సోమవారం ఆటో క్యాబ్ స్కూల్ వ్యాన్లు రోడ్డెక్కని పరిస్థితి ఏర్పడనున్నది. తమ సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోవడానికి నిరసనగా బంద్ కు దిగడం జరుగుతుందని కార్మిక వర్గం పేర్కొంది. ఈ బంద్ ద్వారా రవాణా సంఘాల నేతలు ప్రభుత్వం ముందు అనేక డిమాండ్లను ఉంచారు. ఆర్టీసీలో ఈవీ ఆటోలను ప్రవేశపెట్టే ప్రతిపాదనను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. దీనితో పాటు ప్రతి ఆటో డ్రైవర్‌కు ఏటా రూ. 12 వేల ఆర్థిక సహాయం అందించాలని ఆటో ప్రైవేట్ రవాణా కార్మికుల భద్రత కోసం ప్రత్యేకంగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఓలా, ఉబర్, ర్యాపిడో వంటి ప్లాట్‌ఫామ్‌లలో అనుమతులు లేకుండా నడుస్తున్న బైక్ ట్యాక్సీ సేవలపై తక్షణమే నిషేధం విధించాలని డిమాండ్ చేస్తున్నారు. ట్రాఫిక్ చలాన్ల భారంతో నలిగిపోతున్న డ్రైవర్లను ఆదుకునేందుకు పాత చలాన్లపై 80 శాతం సబ్సిడీ ఇవ్వాలని, నిలిపివేసిన ఆటో త్రీవీలర్ లైసెన్సుల పునరుద్ధరణ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.




## బాహుబలి జేసీబీతో గచ్చిబౌలిలో ప్రమాదకర భవనం కూల్చివేసిన హైడ్రా

### గచ్చిబౌలి ఆంజనేయ నగర్‌లో ప్రమాదకర భవనం కూల్చివేత

### నిన్న కూలిన భవనం పక్కనే దెబ్బతిన్న మరో నిర్మాణం

### సీఎంసీ, హైడ్రా ఆధ్వర్యంలో సంయుక్త ఆపరేషన్

### ముందుజాగ్రత్తగా సమీప అపార్ట్‌మెంట్ వాసుల తరలింపు

### అనుమతుల్లేని అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించిన అధికారులు

రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలిలోని ఆంజనేయ నగర్‌లో శనివారం ఓ ఏడంతస్తుల భవనం కుప్పకూలిన ఘటన నేపథ్యంలో, దాని పక్కనే ప్రమాదకరంగా మారిన మరో బహుళ అంతస్తుల భవనాన్ని అధికారులు కూల్చివేశారు. సీఎంసీ (సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్), హైడ్రా బృందాలు సంయుక్తంగా ఆదివారం ఉదయం ఈ ఆపరేషన్ చేపట్టాయి.శనివారం సాజిద్ అనే వ్యక్తికి చెందిన భవనం కూలిపోవడంతో, దాని శిథిలాలు పక్కనే ఉన్న మరో ఏడంతస్తుల భవనంపై పడ్డాయి. దీంతో ఆ భవనం కూడా తీవ్రంగా దెబ్బతిని, ఏ క్షణమైనా కూలిపోయే స్థితికి చేరింది. ఈ నిర్మాణం వల్ల చుట్టుపక్కల భవనాలకు, ప్రజలకు పెను ప్రమాదం పొంచి ఉందని సీఎంసీ అధికారులు నిర్ధారించారు. వారి అభ్యర్థన మేరకు హైడ్రా బృందాలు రంగంలోకి దిగి కూల్చివేత పనులను ప్రారంభించాయి.ఈ భవనాలు అత్యంత సమీపంలో, ఎలాంటి ఖాళీ స్థలం లేకుండా నిర్మించడంతో కూల్చివేత సవాలుగా మారింది. 'బాహుబలి' జేసీబీ వంటి భారీ యంత్రాలను ఉపయోగిస్తూ, సమీపంలోని ఇతర నిర్మాణాలకు ఎలాంటి నష్టం కలగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కూల్చివేత నేపథ్యంలో ముందుజాగ్రత్త చర్యగా, సమీపంలోని స్టెర్లింగ్ వైట్‌ఫీల్డ్ అపార్ట్‌మెంట్‌లోని నివాసితులను ఇళ్లు ఖాళీ చేయించారు. ఆ ప్రాంతంలోకి ప్రజలు రాకుండా పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆంజనేయ నగర్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా కేవలం 50 గజాల స్థలంలోనే ఏడంతస్తుల వరకు పేకమేడల్లా భవనాలు నిర్మించారని అధికారులు తెలిపారు. ఈ అక్రమ నిర్మాణాలు ప్రజల ప్రాణాలకు ముప్పుగా పరిణమించడంతో కఠిన చర్యలకు ఉపక్రమించారు. ఈ ఘటనతో అక్రమ నిర్మాణాలపై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నట్లు స్పష్టమవుతోంది.



## ప్రభుత్వంతో చర్చలు సఫలం.. తెలంగాణలో ఆటో, క్యాబ్ సమ్మె విరమణ

### తెలంగాణలో ఈ అర్ధరాత్రి నుంచి జరగాల్సిన ఆటో, క్యాబ్ సమ్మె విరమణ

### ప్రభుత్వంతో కార్మిక సంఘాల చర్చలు విజయవంతం

### డిమాండ్లపై మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూల హామీ

### సమ్మెను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించిన ఐక్య కార్యాచరణ కమిటీ

### ప్రయాణికులకు తప్పిన రవాణా కష్టాలు

తెలంగాణలో ఈ అర్ధరాత్రి నుంచి తలపెట్టిన ఆటో, క్యాబ్, స్కూల్ వ్యాన్ డ్రైవర్ల నిరవధిక సమ్మె విరమించుకున్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ జరిపిన చర్చలు ఫలించడంతో యూనియన్లు ఈ నిర్ణయం తీసుకున్నాయి. దీంతో రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా హైదరాబాద్ నగరవాసులు ఊపిరి పీల్చుకున్నారు.ఆగస్టు 23 అర్ధరాత్రి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆటోలు, క్యాబ్‌లు, స్కూల్ వ్యాన్‌లు నిలిపివేయాలని 'కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ' పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో, ప్రభుత్వం వెంటనే స్పందించి యూనియన్ల నేతలను చర్చలకు ఆహ్వానించింది. మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో ఆయన యూనియన్ల డిమాండ్ల పట్ల సానుకూలంగా స్పందించారు.ప్రధానంగా ఆర్టీసీ ద్వారా ఈవీ ఆటోలను ప్రవేశపెట్టాలన్న ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని, ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్ల కోసం ప్రత్యేకంగా ఒక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి.ఈ డిమాండ్లపై మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించి, వాటి పరిష్కారానికి స్పష్టమైన హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా సంక్షేమ బోర్డు ఏర్పాటుకు ఆయన అంగీకారం తెలిపినట్టు సమాచారం. ప్రభుత్వ హామీతో సంతృప్తి చెందిన యూనియన్ల నేతలు, సమ్మెను విరమించుకుంటున్నట్లు అధికారికంగా ప్రకటించారు. మంత్రితో చర్చలు సఫలం కావడంతో, యథావిధిగా ఆటోలు, క్యాబ్‌లు, ఇతర ప్రైవేట్ వాహనాలు రోడ్డెక్కనున్నాయి. దీంతో ప్రయాణికులకు రవాణా కష్టాలు తప్పినట్టయింది.



ప్రజావీక్షణం
దినపత్రిక

# కొత్త సార్సాల సర్పంచ్‌పై దాడి.. ప్రాణ రక్షణ కల్పించాలని డిమాండ్....

**సిర్పూర్ కాగజ్ నగర్ ప్రతినిధి :ఆగస్టు 23 (ప్రజా వీక్షణం న్యూస్ )**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా : కాగజ్‌నగర్ మండలం కొత్త సార్సాల గ్రామ సర్పంచ్ కొండగొర్ల ప్రకాష్‌పై దాడి జరిగిందన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. వీధి దీపాల సమస్యలను పరిశీలిస్తూ, వినాయక చవితి ఏర్పాట్ల కోసం స్థల పరిశీలన చేస్తున్న సమయంలో కొందరు తనపై దాడికి పాల్పడ్డారని సర్పంచ్ ఆరోపించారు. ఈ ఘటనపై పోలీసులు ఎనిమిది మందిపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. తనకు ప్రాణ భయం ఉందని, రక్షణ కల్పించాలని సర్పంచ్ అధికారులను కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం విధులు నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధిపై దాడి చేయడం సరికాదని సర్పంచుల సంఘం ఖండించింది. సర్పంచ్‌కు తక్షణ భద్రత కల్పించడంతో పాటు ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు అధికారులు, పోలీసులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వాస్తవాలు పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి రావాల్సి ఉంది.



# భర్తకు తెలియకుండా 8 ఏళ్లుగా పొదుపు.. రూ.12 లక్షలు ఎలుకలు తినేశాయి!

## యూపీలో విచారకర ఘటన

## భర్తకు తెలియకుండా, పెట్టెలో డబ్బు దాచుకున్న మహిళ

## బంగారం కొనాలని నిర్ణయం

## పెట్టె తెరిచి చూస్తే ముక్కలైన నోట్లు

ఉత్తరప్రదేశ్‌లో ఓ వింత ఘటన వెలుగులోకి వచ్చింది. భర్తకు తెలియకుండా ఓ మహిళ ఎనిమిదేళ్లుగా కూడబెట్టిన లక్షల రూపాయల నగదు ఎలుకల పాలైంది. బంగారం కొనుగోలు చేద్దామని ఆశతో దాచుకున్న ఆ డబ్బు, చివరకు చిత్తుకాగితాలుగా మారడంతో ఆ కుటుంబం తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది. వివరాల్లోకి వెళితే, యూపీలోని గోండా జిల్లాకు చెందిన ఓ మహిళ, ఇంటి ఖర్చుల నుంచి కొద్దికొద్దిగా డబ్బు పక్కన పెడుతూ వచ్చింది. అలా సుమారు ఎనిమిదేళ్లలో రూ.12 లక్షల వరకు పొదుపు చేసింది. ఈ విషయం తన భర్తకు కూడా తెలియకుండా జాగ్రత్తపడింది. ఈ డబ్బును ఓ ట్రంకు పెట్టెలో భద్రపరిచింది. ఇటీవల, ఆ డబ్బుతో బంగారం ఆభరణాలు కొనాలని నిర్ణయించుకుంది. దీంతో ఎంతో ఆశతో ట్రంకు పెట్టెను తెరిచింది. కానీ లోపల దృశ్యం చూసి ఆమెకు గుండె ఆగినంత పనైంది. కరెన్సీ నోట్ల కట్టలను ఎలుకలు ముక్కలు ముక్కలుగా కొరికి పడేశాయి. చాలా నోట్లు పూర్తిగా నాశనమయ్యాయి. కుటుంబ సభ్యులు ఆ చిరిగిన నోట్ల మధ్యలోంచి పనికొచ్చేవాటిని వేరుచేసేందుకు ప్రయత్నించినా, పెద్ద మొత్తం నష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో, ముఖ్యంగా ఎక్స్ లో వైరల్ అయింది. చిరిగిన నోట్ల కట్టలను చూసి నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇంట్లో పెద్ద మొత్తంలో నగదు దాచుకోవడం ఎంత ప్రమాదకరమో ఈ ఘటన తెలియజేస్తోంది. దొంగతనం, అగ్నిప్రమాదం, తేమ లేదా ఎలుకల వంటి వాటి వల్ల నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని, డబ్బును బ్యాంకు ఖాతాల్లో దాచుకోవడం సురక్షితమని ఈ ఉదంతం మరోసారి స్పష్టం చేసింది.



# ఆటోల బంద్‌ను విజయవంతం చేయాలి

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 23 (ప్రజా వీక్షణం న్యూస్)**

ఆటో కార్మికుల సమస్యల ను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం నిర్వహించనున్న ఆటోల బంద్‌ను విజయవంతం చేయాలని జేఏసీ నాయకు లు పిలుపునిచ్చారు. ఆటో డ్రైవర్లకు ఏటా రూ.12 వేల ఆర్థిక సహాయం, రవాణా కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశా రు. ఆర్టీసీ ద్వారా ఈవీ ఆటోల ప్రవేశం, ఓలా, ఉబర్, ర్యాపిడో ద్విచక్ర వాహన సేవలను నియం త్రించాలని కోరారు. ఈ మేరకు జేఏసీ నాయకులు హనుమకొండ పోలీస్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమం లో జేఏసీ కన్వీనర్ ఇసం పెల్లి సంజీవ్‌తో పాటు పలు వురు ఆటో కార్మికులు పాల్గొన్నారు.



# దేవరకద్రలో అకాల వర్షం..

## ఇళ్ల ముందు నిలిచిపోయిన నీరు..

**దేవరకద్ర ఆగస్టు 23 ప్రజా విక్షణం**

మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం రాత్రి అకాల వర్షం కురిసింది. దీని వలన ఇళ్ళ ముందు వర్షం నీరు నిలిచిపోయినది. ఈ విషయమై మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా కూడా ఎవరు పట్టించుకోవడం లేదు. ఇళ్ళ ముందు వర్షం నీరు నిలిచిపోవడంతో నడవడానికి చాలా ఇబ్బందికరంగా ఉన్నది. కనీసం అధికారులు నాలుగో వార్డులో మొరం వేస్తే బాగుంటుందని ఆ ప్రాంత ప్రజలు అంటున్నారు.



# నేడు ప్రజావాణి కార్యక్రమం

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 23 (ప్రజా వీక్షణం న్యూస్)**

ప్రజా సమస్యల పరిష్కారా నికి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌తో పాటు హనుమకొం డ, పరకాల ఆర్డీవో కార్యాలయాలు, మండల తహసీ ల్దార్ కార్యాలయాల్లోప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలపై అర్జీలు సమర్పించి ప్రజా వాణి కార్యక్రమాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.



# ఆ మండలం లో పైసలిస్తేనే రేషన్ కార్డు అమలా...?

## లేకపోతే పెండింగా...?

## వివరాలు మరో సంచికలో....!

**రేషన్ కార్డుల మంజూరు, అమలు విషయంలో అర్హులైన పేదల నుంచి డబ్బులు ఇస్తేనే రేషన్ కార్డు ప్రక్రియ ముందుకు సాగుతుందన్న బాధితులు....!**

# హామీలను అమలు చేయాలి

## - సిపిఎం నేత పోతినేని సుదర్శన్

## - కార్మికుల సమ్మెకు సిపిఎం మద్దతు

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 23(ప్రజా వీక్షణం):**

ట్రాన్స్పోర్ట్ కార్మికుల సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు తెలిపారు. స్థానిక మంచికంటి భవన్లో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అధ్యక్షతన ఆదివారం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 23వ తేదీ అర్ధరాత్రి నుండి ఆటో కార్మికులు ప్రైవేటు వ్యాను స్కూల్ వ్యాన్లు బందును జయప్రదం చేయాలని ఈ బంద్ కు ప్రజలు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు పన్నెండు వేల రూపాయలు ఇస్తానన్న ఆర్థిక సహాయం ఇవ్వాలని ఆర్టీసీ సంస్థ తరపున ఎలక్ట్రికల్ ఆటో వాహనాలు నడపాలని చేస్తున్న ప్రయత్నం రద్దు చేయాలని రాపిడో ఓలా ఉబర్ రద్దుచేసి ప్రభుత్వమే యాప్ ద్వారా రాపిడో సంస్థను నడపాలని తదితర సమస్యల సాధన కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆటో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆటోలు బంద్ చేయాలని కార్మిక సంఘాల జేఎసి పిలుపునివ్వడం జరిగిందనీ రవాణా శాఖ మంత్రి కార్మిక సంఘాలు చేపట్టిన బంద్ విరమించాలని ప్రకటనకే పరిమితం అయ్యారు తప్ప కార్మిక సంఘాల జేఎసితో ఎందుకు చర్చలు జరిపరని ప్రశ్నించారు. ప్రభుత్వం ఆటో కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఉచిత బస్సు సౌకర్యం వల్ల ఆటో కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. రవాణా రంగ కార్మికులు కుటుంబాన్ని పోషించలేక అప్పుల పాలయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి రవాణా రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, అన్నవరపు సత్యనారాయణ, కారం పుల్లయ్య, బ్రహ్మాచారి, లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు ఎస్ ఏ నబి, నిమ్మల వెంకన్న, వంశీ, పిట్టల అర్జున్, చిలకమ్మ, వీర్ల రమేష్, గడ్డం స్వామి, భూక్య రమేష్, కోబల్, నరేష్, సాంబశివ తదితరులు పాల్గొన్నారు.



# సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలను తీవ్రం చేయాలి

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 23 (ప్రజా వీక్షణం న్యూస్)**

సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలను మరింత తీవ్రం చేయాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆదివా రం బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయం లో నేదునూరి రాజమౌళి అధ్యక్షతన అయిప్సో జిల్లా మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ శాంతికి విఘాతం కలిగి స్తున్న యుద్ధాలు, దురాక్ర మణలను ఖండించాలని కోరారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం,మానవహక్కుల పరిరక్షణకు ప్రజా సంఘాలు ఐక్యంగా పనిచేయాలన్నా రు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్ష పతి, నేదునూరి జ్యోతి, తోట బిక్షపతి, మద్దెల ఎల్లే ష్ తదితరులు పాల్గొన్నారు.





# సైబర్‌వాల్‌నెట్‌తో కిట్స్ వరంగల్ ఎంఓయూ

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 23 (ప్రజా వీక్షణం న్యూస్)**

పరిశ్రమ ఆధారిత సైబర్ సెక్యూరిటీ విద్య, ఆచరణా త్మక శిక్షణకు వీలుగా కిట్స్ వరంగల్ సీఎస్ఈ (నెట్ వర్క్స్) విభాగం హైదరా బాద్‌కు చెందిన సైబర్ వాల్‌నెట్ ప్రైవేట్ లిమిటె డ్‌తో అవగాహన ఒప్పం దం కుదుర్చుకుంది. కిట్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోకరెడ్డి, సైబర్‌వాల్‌నెట్ వ్యవస్థాపకుడు, సీఈఓ ప్రసాద్ పాలేపు ఎంఓయూ పై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా విద్యా ర్థులకు సైబర్‌సెక్యూరిటీ ల్యాబ్స్, ఇంటర్న్‌షిప్‌లు, పరిశ్రమ ఆధారిత ప్రాజె క్టులు, పరిశోధన, ఆర్‌అం డ్‌డీ, క్యాప్‌స్టోన్ ప్రాజెక్టుల్లో అవకాశాలు కల్పించనున్న ట్లు తెలిపారు. కార్యక్రమం లో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్‌రెడ్డి, విభాగాధిపతు లు, అధ్యాపకులు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

SPORTS/ BUSINESS

24 సోమవారం ఆగస్టు 2026

www.prajaveekshanam.in

# క్లీన్‌స్వీప్‌పై గురి

నేటి నుంచి లంకతో భారత్ రెండో టెస్టు ఉదయం 10 నుంచి సోనీ స్పోర్ట్స్‌లో కొలంబో: విదేశీ గడ్డపై మూడేండ్ల విరామం తర్వాత టెస్టు సిరీస్ కైవసం చేసుకునేందుకు భారత్ సన్నద్ధమైంది. తొలి టెస్టులో అద్భుత విజయం సాధించిన గిల్‌సేన శ్రీలంకతో ఆదివారం మొదలయ్యే రెండో, ఆఖరి టెస్టులోనూ గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. ఈ పోరులోనూ నెగ్గి 2-0తో సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేస్తే ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో భారత్ 57.58 శాతంతో నాలుగో స్థానానికి ఎగబాకే అవకాశం ఉంది.గిల్, జైస్వాల్ మెప్పిస్తారా?తొలి టెస్టులో భారీ శతకంతో మెరిసిన పడిక్కల్, ఫిఫ్టీలతో ఆకట్టుకున్న కేఎల్ రాహుల్, రిషబ్ పంత్, జురెల్ అదే ఫామ్ కొనసాగిస్తే జట్టుకు తిరుగుండదు. అదే సమయంలో కెప్టెన్ గిల్, ఓపెనర్ జైస్వాల్ బ్యాట్ల నుంచి కూడా పరుగులు రావాలని మేనేజ్‌మెంట్ ఆశిస్తోంది. తొలి టెస్టు రెండు ఇన్నింగ్స్‌ల్లో గిల్ విఫలం అవ్వగా.. జైస్వాల్ తొలి ఇన్నింగ్స్‌లో శుభారంభం దక్కినా మంచి స్కోరు చేయలేకపోయాడు. గతేడాది ఢిల్లీలో వెస్టిండీస్‌పై సెంచరీ చేసిన తర్వాత జైస్వాల్ ఆడిన గత ఎనిమిది ఇన్నింగ్స్‌ల్లో ఒక్క ఫిఫ్టీ మాత్రమే కొట్టాడు. మరోవైపు కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత 10 టెస్టుల్లో 73 సగటుతో 1100 పరుగులు చేసిన గిల్, సారథిగా తన తొలి విదేశీ సిరీస్ విజయాన్ని అందుకోవాలని ఆరాటపడుతున్నాడు అందుకోసం బ్యాటర్‌గా తన మార్కు చూపెట్టాల్సిన అవసరం ఉంది. ఇక, గాలె టెస్టులో తీవ్రంగా నిరాశపరిచిన స్పిన్నర్ కుల్‌దీప్ స్థానంలో ఆఫ్ స్పిన్నర్ సారాంశ్ జైన్‌ను తుది జట్టులోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. లంక బ్యాటింగ్ లైనప్‌లో ఎడమచేతి వాటం బ్యాటర్లు ఎక్కువగా ఉండటంతో జట్టు యాజమాన్యం ఈ మార్పుపై ఆలోచిస్తోంది. మరోవైపు శ్రీలంక తమ టాపార్డర్‌ను బలోపేతం చేసేందుకు ఫామ్‌లో ఉన్న కొత్త ఓపెనర్ కమిల్ మిషారా, సహన్ అరచ్చిగేను జట్టులోకి తీసుకుంది. తొలి టెస్టులో చేసిన తప్పిదాలు సరిదిద్దుకొని ఈ మ్యాచ్‌లో నెగ్గి సిరీస్‌ను పంచుకోవాలని ధనంజయ డిసిల్వా కెప్టెన్సీలోని ఆతిథ్య జట్టు భావిస్తోంది. ఇక, కొలంబోలో వర్ష సూచన తక్కువే ఉంది. పొడిగా ఉన్న పిచ్‌పై కాస్త పచ్చిక కనిపిస్తోంది కాబట్టి పేసర్లకు కొంత అనుకూలించొచ్చు.

# భారత్ ఖేల్ ఖతం

## 1-3 నెదర్లాండ్స్ చేతిలో ఓటమి

## సెమీస్ ఆశలు గల్లంతు

## నేడు ఆసీస్‌తో అమ్మాయిల మ్యాచ్

ఆమ్స్‌స్టెల్వీన్: పురుషుల హాకీ ప్రపంచకప్‌లో భారత్‌కు మళ్లీ నిరాశే. మెగా టోర్నీలో ఐదు దశాబ్దాల తర్వాత చాంపియన్‌గా నిలవాలని ఆశించిన జట్టు పోరాటం సెమీఫైనల్ చేరకుండానే ముగిసింది. శనివారం కచ్చితంగా నెగ్గాల్సిన రెండో రౌండ్ మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ సింగ్ కెప్టెన్సీలోని టీమిండియా 1-3తో ఒలింపిక్ చాంప్ నెదర్లాండ్స్ చేతిలో పరాజయం పాలైంది. ఆఖరి 10 నిమిషాల్లో చేసిన పొరపాట్లు మన జట్టును దెబ్బతీశాయి. తొలి రెండు క్వార్టర్స్‌లో డిఫెండర్లు డచ్ దాడిని సమర్థవంతంగా అడ్డుకోవడంతో ఫస్టాఫ్ 0-0తో ముగించింది. కానీ, ద్వితీయార్థంలో డచ్ టీమ్ వరుస ఫీల్డ్ గోల్స్‌తో విరుచుకుపడింది. 41వ నిమిషంలో టెల్గెన్‌క్యాంప్, 51వ నిమిషంలో హుడెమేకర్స్ చెరో గోల్ కొట్టగా.. తర్వాతి నిమిషంలోనే లభించిన పెనాల్టీ కార్నర్‌ను కెప్టెన్ హర్మన్‌ప్రీత్ డ్రాగ్ ఫ్లిక్‌తో గోల్ చేసి భారత శిబిరంలో ఆశలు రేపాడు. కానీ, 55వ నిమిషంలో థిజ్స్ వాన్ డామ్ సునాయాస గోల్ కొట్టి నెదర్లాండ్స్ విజయాన్ని ఖాయం చేశాడు. దాంతో, హాకీ ప్రపంచకప్ చరిత్రలో భారత్ ఒక్కసారి కూడా ఓడని రికార్డును డచ్ టీమ్ కొనసాగించింది. కాగా, మహిళల టోర్నీలో ఆదివారం జరిగే మ్యాచ్‌లో ఆస్ట్రేలియాతో భారత్ పోటీ పడనుంది. ఇందులో గెలిస్తే సెమీస్ చేరుతుంది.



# కాంస్యమే కనకమాయె

## గాయత్రి జోడీకి కంచు పతకం

## సెమీస్‌లో ప్రపంచ నం.1 జంట చేతిలో పరాజయం

న్యూఢిల్లీ: ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో భారత ద'బుల్లెట్స్' పుల్లెల గాయత్రి-ట్రీసా జాలీ అసాధారణ ఆటకు కాంస్య పతకం లభించింది. అన్‌సీడెడ్‌గా, ఎలాంటి అంచనాలు లేకుండా బరిలోకి దిగి ప్రపంచ మేటి షట్లర్లు, ముగ్గురు సీడెడ్ ద్వయాలను మట్టికరిపిస్తూ దూసుకెళ్తున్న భారత ద్వయం అద్భుత పోరాటం అంతిమ గమ్యం వరకూ చేరలేకపోయింది. స్వర్ణంపై గురి పెడుతూ ముందుకెళ్లిన ఈ యువ షట్లర్లు సెమీఫైనల్లో ప్రపంచ నంబర్ వన్ ప్రత్యర్థులకు తలవంచి కంచు పతకంతో తిరిగొచ్చారు. శనివారం జరిగిన సెమీఫైనల్లో ప్రపంచ 39వ ర్యాంకర్ అయిన గాయత్రి-ట్రీసా 21-18, 13-21, 8-21తో టాప్ సీడ్, డిఫెండింగ్ చాంపియన్ లియు షెంగ్ షు-టాన్ నింగ్ (చైనా) చేతిలో పోరాడి ఓడారు. గంటా 11 నిమిషాల పాటు సాగిన ఈ హోరాహోరీ పోరులో తొలి గేమ్‌ను గెలుచుకుని ఔరా అనిపించిన భారత జంట ఆ తర్వాత చైనా డ్రాగన్ల ఆధిపత్యానికి లొంగిపోయింది. అయినా ఈ మెగా టోర్నీ మహిళల డబుల్స్‌లో గుత్తా జ్వాల-అశ్విని పొన్నప్ప (2011) తర్వాత మెడల్ గెలిచిన రెండో ద్వయంగా.. ఈ విభాగంలో 15 ఏండ్ల సుదీర్ఘ విరామం అనంతరం దేశానికి పతకం అందించిన షట్లర్లుగా కొత్త చరిత్ర సృష్టించారు. ఆశలు రేపి..చైనా ద్వయంతో ఆడిన ఏడు మ్యాచ్‌ల్లో ఒకేసారి నెగ్గిన గాయత్రి-ట్రీసా ద్వయం ఈ పోరును అద్భుతంగా ఆరంభించింది. తొలి గేమ్‌లో 7-2తో ఆధిక్యంలోకి దూసుకెళ్లి చైనా జోడీపై ఒత్తిడి పెంచింది. కానీ, ప్రత్యర్థులు పుంజుకొని వరుసగా 10 పాయింట్లు సాధించి బ్రేక్ టైమ్‌కు 11-7తో ముందంజలో నిలిచారు. ఈ దశలో మళ్లీ జోరు పెంచిన భారత ద్వయం వరుసగా 6 పాయింట్లు సాధించి 12-12తో స్కోరు సమం చేసింది. ట్రీసా క్రాస్ కోర్ట్ విన్నర్‌తో ఆధిక్యంలోకి వెళ్ళింది. 16-18తో రెండు పాయింట్ల వెనుకంజలో ఉన్న దశలో స్టేడియంలోని 8 వేల మంది అభిమానుల కేరింతల గాయత్రి-ట్రీసా అసాధారణ ఆటతీరును కనబరిచారు. ముఖ్యంగా ట్రీసా పవర్‌ఫుల్ స్మాష్‌లతో విరుచుకుపడింది. దాంతో వరుసగా 5 పాయింట్లు సాధించి తొలి గేమ్‌ను నెగ్గిన భాతర అమ్మాయిలు.. నంబర్ వన్ ద్వయానికి షాకిచ్చేలా కనిపించారు. ఆత్మరక్షణలోకి..తొలి గేమ్ నెగ్గిన ఉత్సాహంలో రెండో గేమ్‌లోనూ భారత జోడీ పోటాపోటీగా ఆడింది. కానీ, స్కోరు 12-12 వద్ద జరిగిన 49 షాట్ల సుదీర్ఘ ర్యాలీలో చైనా ప్లేయర్లు కీలక పాయింట్ నెగ్గడం మ్యాచ్‌లో టర్నింగ్ పాయింట్. అక్కడి నుంచి ఏకాగ్రత కోల్పోయిన గాయత్రి-ట్రీసా జంట దూకుడు బదులు ఆత్మరక్షణలోకి వెళ్లింది. పదే పదే పొరపాట్లు చేయడంతో చైనా జోడీ వరుస పాయింట్లతో ముందుకెళ్తూ మ్యాచ్‌ను నిర్ణయాత్మక మూడో గేమ్‌కు తీసుకెళ్లింది.   . తమ ర్యాంక్ (39) తక్కువే అయినా ఎదురుగా ఏ దిగ్గజ జంటనైనా ఓడించగల సామర్థ్యం ఉందనే నమ్మకాన్ని వారిలో బలపరిచాం. గాయత్రి కోర్టులో ఆడుతున్నప్పుడు కోచ్‌గా నా ఇతర ప్లేయర్లను చూసినట్లే చూస్తాను. కానీ ఒకే కుటుంబంలో ఇద్దరు క్రీడాకారులు ఉండటం.. ఇద్దరూ అర్జున అవార్డు గ్రహీతలు కావడం చాలా అరుదు. దేవుడి దయ వల్ల ఇది సాధ్యమైంది. గాయత్రి ప్రదర్శన, ఆమె క్రమశిక్షణ చూసి తండ్రిగా ఎంతో గర్వపడుతున్నా.

# రెండో రోజే చేతులెత్తేసిన బంగ్లాదేశ్..

## సెకండ్ టెస్టులో ఆసీస్ ఇన్నింగ్స్ విజయం

బంగ్లాదేశ్ తో జరిగిన రెండో టెస్టు లో ఆస్ట్రేలియా ఘనవిజయం సాధించింది. కేవలం రెండు రోజుల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను ఇన్నింగ్స్ 51 పరుగుల తేడాతో చిత్తుచేసింది. ఈ గెలుపుతో రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను ఆస్ట్రేలియా 1-1 తో సమం చేసింది. స్వదేశంలో జరిగిన తొలి టెస్టు లో ఎదురైన అనూహ్య ఓటమికి ఈ విజయంతో ఆసీస్ ప్రతీకారం తీర్చుకుంది. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా పేస్ బౌలర్లు నిప్పులు చెరిగారు. ముఖ్యంగా మిచెల్ స్టార్క్ (10 వికెట్లు), ప్యాట్ కమిన్స్ (6 వికెట్లు) ధాటికి బంగ్లా బ్యాటర్లు నిలువలేకపోయారు. ఆసీస్ పేసర్ల ఉధృతికి బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 64 పరుగులకే కుప్పకూలగా.. రెండో ఇన్నింగ్స్‌లో 95 పరుగులకే ఆలౌట్ అయింది. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 210 పరుగులు చేసింది. రెండో రోజు 165/8 ఓవర్‌నైట్ స్కోరుతో బ్యాటింగ్ కొనసాగించిన ఆసీస్‌ను కామెరూన్ గ్రీన్ (67), నాథన్ లయన్ (32 నాటౌట్) ఆదుకున్నారు. వీరి కీలక భాగస్వామ్యం ఆసీస్‌కు విలువైన ఆధిక్యాన్ని అందించింది. బంగ్లాదేశ్ బౌలర్లలో షోరిఫుల్ ఇస్లాం ఒక్కడే 7 వికెట్లు పడగొట్టి అద్భుత ప్రదర్శన కనబరిచాడు. పేస్‌కు అనుకూలించిన పిచ్‌పై ఆస్ట్రేలియా బౌలర్లు పూర్తి ఆధిపత్యం ప్రదర్శించడంతో ఈ మ్యాచ్ రెండో రోజు రెండో సెషన్‌లోనే ముగిసింది.




# శ్రీలంకతో రెండో టెస్టు.. పడిక్కల్ సెంచరీ.. భారత్ 300/5.. ముగిసిన తొలి రోజు ఆట

కొలంబో వేదికగా శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్టులో మొదటి రోజు ఆట ముగిసింది. తొలి రోజు ఆట పూర్తయ్యే సమయానికి ఇండియా 300 పరుగులకు 5 వికెట్లు కోల్పోయింది. భారత యువ ఆటగాడు దేవ్‌దత్ పడిక్కల్ తొలి రోజు ఆటలో సెంచరీ సాధించాడు. పడిక్కల్‌కు వరుసగా ఇది రెండో సెంచరీ. శ్రీలంకతో జరిగిన తొలి టెస్టులో కూడా అతడు సెంచరీ సాధించిన సంగతి తెలిసిందే.193 బంతుల్లో అతడు 117 పరుగులు చేశాడు. కేశర నువాంత బౌలింగ్‌లో బౌల్డ్ అయ్యాడు. ఆట ముగిసే సమయానికి ధ్రువ్ జరెల్ 7 పరుగులతో, సారాంశ్ జైన్ 4 పరుగులతో క్రీజులో ఉన్నారు. మ్యాచుకు ముందు టాస్ గెలిచిన ఇండియా బ్యాటింగ్ ఎంచుకుంది. యశస్వి జైశ్వాల్, కేఎల్ రాహుల్ ఓపెనర్లుగా బరిలోకి దిగారు. 11 ఓవర్లకు 37 పరుగుల వద్ద ఇండియా తొలి వికెట్ కోల్పోయింది. 18 పరుగులు చేసిన రాహుల్.. లాహిరు కుమార బౌలింగ్‌లో కీపర్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. అనంతరం దేవ్‌దత్ పడిక్కల్ బ్యాటింగ్‌కు దిగాడు. తర్వాత యశస్వి జైశ్వాల్ 45 పరుగులకు ఔటయ్యాడు.17వ ఓవర్లో ఇండియా 66 పరుగుల వద్ద అసిత ఫెర్నాండో బౌలింగ్‌లో జైశ్వాల్ బౌల్డయ్యాడు. తర్వాత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్‌కు దిగాడు. తర్వాత గిల్, పడిక్కల్ నెమ్మదిగా ఆడారు. గిల్ 99 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేసుకున్నాడు. తర్వాత 108 బంతులకు అదే 50 పరుగులకు ఔటయ్యాడు. అసిత ఫెర్నాండో బౌలింగ్‌లో నిరోషన్ డిక్వెల్లాకు క్యాచ్ ఇచ్చి, వెనుదిరిగాడు. తర్వాత రిషబ్ పంత్ క్రీజులోకి వచ్చాడు. అయితే, 3 పరుగుల వద్ద రిషబ్ పంత్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. అనంతరం రవీంద్ర జడేజా బ్యాటింగ్‌కు వచ్చాడు. ఈ సమయంలో 58 ఓవర్లు పూర్తికాగా, ఇండియా స్కోరు 208/3గా ఉంది.క్రీజులో ఉన్న పడిక్కల్, జడేజా బాధ్యతాయుతంగా ఆడారు. పడిక్కల్ 168 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. తర్వాత ఇండియా స్కోర్ 281 పరుగుల వద్ద ఉండగా నాలుగో వికెట్ కోల్పోయింది. పడిక్కల్ 117 పరుగుల వద్ద ఔటయ్యాడు. ఆ తర్వాత ధ్రువ్ జురెల్ బ్యాటింగ్‌కు వచ్చాడు. అనంతరం రవీంద్ర జడేజా 43 పరుగులు చేసి, అసిత ఫెర్నాండో బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. తర్వాత సారాంశ్ జైన్ బ్యాటింగ్‌కు దిగాడు. ఆట ముగిసే సమయానికి భారత్ 85 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి, 300 పరుగులు చేసింది. శ్రీలంక బౌలర్లలో అసిత ఫెర్నాండో మూడు వికెట్లు తీయగా, లాహిరు కుమార, కేశర నువాంత్ ఒక్కో వికెట్ తీశారు.






# పడిక్కల్, గిల్ హాఫ్ సెంచరీలు.. నిలకడగా ఆడుతున్న టీమిండియా

శ్రీలంకతో ఆదివారం కొలంబో వేదికగా మొదలైన రెండో టెస్ట్‌లో భారత్ నికలడైన ఆటను ప్రదర్శిస్తోంది. దేవదత్ పడిక్కల్(61), శుభ్‌మన్ గిల్(50) అజేయ అర్ధశతకాలతో రాణించారు. ప్రస్తుతం భారత్ 50.3 ఓవర్లలో 2 వికెట్ల 185 పరుగులు చేసింది. అంతకు ముందు దూకుడుగా ఆడిన యశస్వి జైస్వాల్ (45) పరుగులు చేసి అశితా ఫెర్నాండో బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. కేఎల్ రాహుల్(18) పరుగులు చేసి వెనుదిరిగాడు. కాగా, సారాంశ్ జైన్ టీమిండియా తరఫున ఆరంగేట్రం చేశాడు. మరోవైపు ఈ పోరులోనూ నెగ్గి 2-0తో సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేస్తే ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో భారత్ 57.58 శాతంతో నాలుగో స్థానానికి ఎగబాకే అవకాశం ఉంది.





# భన్సాలీ మైథలాజికల్ మూవీలో కరీనా, ధనుష్.. క్లారిటీ ఇచ్చిన దర్శకుడు!

సంచలన దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ నిర్మాణంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనా కపూర్ ఖాన్, టాలెంటెడ్ హీరో ధనుష్ ప్రధాన పాత్రల్లో ఓ భారీ ప్రాజెక్ట్ తెరకెక్కనున్నట్లు గత కొంతకాలంగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై ప్రముఖ దర్శకుడు పి.ఎస్. మిత్రన్ స్పందిస్తూ ఆసక్తికరమైన అప్‌డేట్ ఇచ్చారు. 'సర్దార్ 2' ప్రమోషన్స్‌లో భాగంగా ఒక మీడియాతో మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్ట్‌పై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని, డేట్స్ సర్దుబాటు చేసే పనిలో ఉన్నామని, త్వరలోనే దీనిపై స్పష్టత వస్తుందని ఆయన ధృవీకరించారు.ఈ సినిమా పూర్తిగా మైథలాజికల్ నేపథ్యంలో సాగే ఓ భారీ అడ్వెంచర్ జంగిల్ డ్రామాగా తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్ తుది దశకు చేరుకుందని, దీని ప్రీ-ప్రొడక్షన్ పనులు 2026 నవంబర్‌లో ప్రారంభమై, 2027 జనవరి నుంచి రెగ్యులర్ షూటింగ్ సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉందని బాలీవుడ్ వర్గాల సమాచారం. ఈ సినిమాతో దర్శకుడు పి.ఎస్. మిత్రన్ హిందీ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టనున్నారు. అంతేకాకుండా, ఈ చిత్రంలో ధనుష్ మరియు కరీనా కపూర్ జంటగా నటించడం ఇదే మొదటిసారి కావడం విశేషం. మరోవైపు, 'దేవ్‌దాస్' చిత్రం తర్వాత కరీనా కపూర్, సంజయ్ లీలా భన్సాలీ కాంబినేషన్‌లో మళ్లీ ఇన్నాళ్లకు సినిమా వస్తుండటంతో సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. 2002లో వచ్చిన 'దేవ్‌దాస్' చిత్రంలో ముందుగా కరీనాను సంప్రదించినప్పటికీ, ఆ తర్వాత ఆ పాత్ర అశ్వర్యరాయ్ బచ్చన్‌కు వెళ్లడంతో వీరి మధ్య చిన్నపాటి మనస్పర్థలు వచ్చాయి. దశాబ్దాల తర్వాత ఈ కాంబో మళ్లీ రిపీట్ కానుండటం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఇదిలా ఉంటే, కరీనా కపూర్ నటించిన తాజా చిత్రం 'దాయ్రా' మేఘనా గుల్జార్ దర్శకత్వంలో పృథ్వీరాజ్ సుకుమారన్ సరసన సెప్టెంబర్ 18, 2026న థియేటర్లలో విడుదల కానుంది.



# భర్త చనిపోతే బొట్టు, గాజులు ఎందుకు తీసేయాలి.. అనసూయ ప్రశ్నలపై నెట్టింట హాట్ డిబేట్..

సినీనటి, యాంకర్ అనసూయ భరద్వాజ్ మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. నెట్టింట తనపై వచ్చే విమర్శలు, ట్రోలింగ్‌కు తరచూ దీటుగా స్పందించే అనసూయ.. తాజాగా భారతీయ సంప్రదాయాలు, మహిళల అలంకరణలు, వితంతువులు పాటించే ఆచారాలపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీశాయి. తన తల్లి వ్యక్తిగత జీవితాన్ని ఉదాహరణగా చెబుతూ అనసూయ పంచుకున్న భావోద్వేగ వీడియో ఒకవైపు పలువురిని ఆలోచింపజేస్తుండగా.. మరోవైపు ఆమె వ్యాఖ్యలపై విమర్శలు, ట్రోలింగ్ కూడా కొనసాగుతున్నాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన వీడియోలో అనసూయ తన తల్లి గురించి భావోద్వేగంగా మాట్లాడారు. గతంలో తన తల్లి కళ్లకు కాటుక పెట్టుకుని, నుదుట బొట్టు ధరించి, తలలో పూలు పెట్టుకుని ఎంతో నిండుగా, అందంగా కనిపించేదని గుర్తుచేసు కున్నారు.అయితే మూడేళ్ల క్రితం తన తండ్రి మరణించిన తర్వాత తల్లి ఈ అలంకరణలన్నింటికీ దూరమవడం తనను ఎంతగానో బాధించిందని చెప్పారు. చిన్నప్పటి నుంచి అమ్మ, అమ్మమ్మలు ఆడపిల్లలకు గాజులు, గజ్జెలు, కాటుక, గోరింటాకు వంటి అలంకరణలను పరిచయం చేస్తారని అనసూయ అన్నారు. అలాంటి అలంకరణలను ఒక మహిళ వ్యక్తిత్వం, ఇష్టం కంటే ఆమె వైవాహిక జీవితంతో ఎందుకు ముడిపెడతారని ప్రశ్నించారు. మహిళలు ఇష్టపడే కట్టు, బొట్టు, గాజులు, పూలు వంటి అలంకరణలను భర్త జీవించి ఉన్నాడా లేదా అనే అంశంతో ఎందుకు అనుసంధానిస్తారని అనసూయ తన వీడియోలో ప్రశ్నించారు. పుట్టుకతోనే మహిళలకు అలవాటైన కొన్ని అలంకరణలను పెళ్లి తర్వాత సంప్రదాయాల పేరుతో భర్తకు ముడిపెట్టడం, భర్త మరణించిన తర్వాత వాటిని దూరం చేయడం తనకు బాధ కలిగిస్తోందని ఆమె అభిప్రాయపడ్డారు.ఒకవేళ జీవితంలో అలాంటి అలంకరణలను తీసేయాల్సిన పరిస్థితి వస్తే.. భర్త మరణంతోనే ఎందుకు ఆ నిర్ణయం ఉండాలని, ఆ సంప్రదాయాల వెనుక ఉన్న కారణాలపై చర్చ జరగాల్సిన అవసరం ఉందనే కోణంలో అనసూయ తన భావాలను వ్యక్తం చేశారు. అయితే అనసూయ చేసిన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ఆమె ప్రశ్నల్లో ఆలోచించాల్సిన అంశం ఉందని మద్దతు ఇస్తుండగా.. మరికొందరు మాత్రం ఆమెను తీవ్రంగా విమర్శిస్తున్నారు. ముఖ్యంగా భర్త బతికున్నప్పటికీ బొట్టు లేకుండా కనిపించే అనసూయ.. ఇప్పుడు బొట్టు, గాజుల గురించి ప్రశ్నించడం ఎంతవరకు సమంజసం? అంటూ కొందరు నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. ఆమె షేర్ చేసిన వీడియోలో కూడా నుదుట బొట్టు లేకపోవడాన్ని ఎత్తిచూపుతూ కామెంట్లు చేస్తున్నారు.

# యష్ 'టాక్సిక్' అడ్వాన్స్ బుకింగ్స్ సునామీ.. రూ. 27 కోట్లు దాటిన వసూళ్లు!




ప్రముఖ నటుడు యష్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'టాక్సిక్' బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టిస్తోంది. ఆగస్టు 26న విడుదల కానున్న ఈ సినిమాకు సంబంధించి అడ్వాన్స్ బుకింగ్స్ జోరుగా సాగుతున్నాయి. ఇండస్ట్రీ నివేదిక ప్రకారం ఈ చిత్రం దేశవ్యాప్తంగా బ్లాక్ చేయబడిన సీట్లతో కలిపి రూ. 27 కోట్ల మార్క్‌ను దాటేసింది. కేవలం ఐదు భాషల్లోనే ఇప్పటివరకు 4 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడయ్యాయి. కేవలం బ్లాక్ చేసిన సీట్లను మినహాయించినా కూడా అడ్వాన్స్ గ్రాస్ రూ. 18 కోట్లకు పైగా ఉండటం విశేషం.ఈ పాన్-ఇండియా చిత్రానికి కర్ణాటకలో భారీ స్పందన లభిస్తోంది. ఒక్క కర్ణాటకలోనే రూ. 14.2 కోట్ల కలెక్షన్లు రాగా, మహారాష్ట్రలో రూ. 2.44 కోట్లు, గుజరాత్‌లో రూ. 1.74 కోట్ల వసూళ్లు నమోదయ్యాయి. నగరాల వారీగా చూస్తే బెంగళూరులో అత్యధికంగా రూ. 8.89 కోట్లు వసూలు కాగా, మైసూర్, కలబురగి తదితర ప్రాంతాల్లో కూడా అడ్వాన్స్ బుకింగ్స్ జోరుగా కొనసాగుతున్నాయి. కన్నడ 2డి వర్షన్‌తో పాటు హిందీ 2D, హిందీ ఐమ్యాక్స్ వెర్షన్లకు కూడా మంచి డిమాండ్ కనిపిస్తోంది. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాలో కియారా అద్వానీ, నయనతార, రుక్మిణి వసంత్, హుమా ఖురేషి, తారా సుతారియా తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి 'ఏ' (A) సర్టిఫికేట్ జారీ చేసింది. యష్ గత చిత్రం 'కేజీఎఫ్: చాప్టర్ 2' తో పోలిస్తే ఇది మరింత భారీ అంచనాల మధ్య విడుదలవుతుండటంతో ట్రేడ్ వర్గాల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది. చివరి గంటల్లో ఈ బుకింగ్స్ మరింత పుంజుకునే అవకాశం ఉంది.

# బ్లాక్ కాస్ట్యూమ్స్‌లో తృప్తి డిమ్రి హొయలు.. టాక్ ఆఫ్ ది టౌన్‌గా కొత్త కలెక్షన్

పాపులర్ ఫ్యాషన్ యాక్సెసరీస్ బ్రాండ్ ఎ యానిమల్ భామ తృప్తి డిమ్రి తొలి బ్రాండ్ అంబాసిడర్‌గా నియామకమైన విషయం తెలిసిందే. ఈ బ్రాండ్ రీసెంట్‌గా ఇప్పుడు ఇండియాలో సరికొత్త ఐకానిక్ సెక్సీ కలెక్షన్స్‌ను లాంచ్ చేసి నూతన అధ్యాయాన్ని ప్రారంభించింది. ఈ క్యాంపెయిన్ కోసం బ్లాక్ కాస్ట్యూమ్స్‌లో మెరిసింది తృప్తి డిమ్రి. బ్లాక్ స్టైలిష్ కాస్ట్యూమ్స్‌లో డైమండ్ జ్యువెలరీ, సాఫ్ట్ వేవ్స్, రేడియేటింగ్ బోల్డ్ అవతార్‌లో గ్లామరస్‌గా కనిపిస్తూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది.ఢిల్లీలోని ఆంబియెన్స్ మాల్స్ విక్టోరియా సీక్రెట్ వద్ద కొత్త కలెక్షన్ లాంచ్ చేశారు. సెక్సీ కలెక్షన్లు ఎప్పుడూ కూడా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే స్వయం వ్యక్తీకరణను మరింత పెంపొందించే విధంగా చేస్తాయని తృప్తి డిమ్రి చెప్పుకొచ్చింది. తృప్తి డిమ్రి ఈ ఏడాది ఓ రోమియో, మా బెహన్ సినిమాల్లో మెరిసింది. ప్రస్తుతం సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో ప్రభాస్ నటిస్తోన్న స్పిరిట్‌లో ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. షూటింగ్ దశలో ఉన్న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది.



Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com